www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -15 మంగళవారం 28 ఏప్రిల్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



# రాష్ట్రంలో దైన్యంగా రైతుల పరిస్థితి




## తెలంగాణ భవన్‌లో కెసిఆర్

**ధాన్యం కోనే దిక్కుల లేకుండా పోయింది**

**బిజెపి ఎంపి తేజస్వీ సూర్య వ్యాఖ్యలు దుర్మార్గం**

**ఒక్కరు కూడా ఎదిరించి మాట్లాడలేక పోయారు**

**బిఆర్ఎస్ ఎంపిలు ఉంటే రణరంగం సృష్టించేవారు**

**హైదరాబాద్, ఏప్రిల్ 27(ప్రజావినికిడి):** రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ప్రభుత్వానికి ధాన్యం కొనడం చేత కావట్లేదని విమర్శించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్థం కావడం లేదు. తెలంగాణ గురించి ఎంపీ తేజస్వి సూర్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. **మిగతా 2లో...**

# ఇండియాన్యూజిలాండ్ మధ్య ఎఫ్‌టిఎ ఒప్పందం



**న్యూఢిల్లీ ఏప్రిల్ 27(ప్రజావినికిడి):** భారత్ న్యూజిలాండ్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ) ఇరుదేశాలకు ఎంతో మేలు చేస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. సోమవారం ఇరుదేశాల నడుమ కీలక ఎఫ్‌టిఎ కుదిరిన తరువాత ప్రధాని మోడీ స్పందించారు. ఎఫ్‌టిఎ ఇరుదేశాల వ్యూహాత్మక భాగస్వామ్య బంధాన్ని మలుపు తిప్పుతుంది. ప్రత్యేకించి రైతులు, యువజనులు, ఎంఎస్ఎంఇలకు ఇతోధిక ప్రయోజనం తథ్యం అని తెలిపారు. ఇరు దేశాల పురోగమన దిశలో ఈ ఎఫ్‌టిఎ మైలురాయి అయి తీరుతుందన్నారు. ఇరుదేశాల మధ్య సోమవారం ఎఫ్‌టిఎపై సంతకాలు జరిగాయి. భారతదేశంలో పర్యటిస్తోన్న న్యూజీలాండ్ వాణిజ్య, పెట్టుబడుల మంత్రి టాడ్ మెక్‌క్లేతో భారత వాణిజ్య వ్యవహారాల మంత్రి పియూష్ గోయల్ విస్తృత చర్చల తరువాత ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఇ ప్పటి ఒప్పందంతో విద్యార్థులు, యువతకు అత్యధిక ప్రయోజనం చేకూరేందుకు రంగం సిద్ధం అయిందని ప్రధాని మోడీ తెలిపారు. పలు స్టార్టప్‌లు వెలుస్తాయి. **మిగతా 2లో...**


2లో.

## బీజేపీలో ఆప్ ఎంపీల విలీనానికి రాజ్యసభ ఆమోదం

**బీజేపీలో చేరిన ఏడుగురు ఆప్ రాజ్యసభ సభ్యులు**

**బీజేపీ పార్లమెంటరీ పార్టీలో విలీనం**

**ఈ విలీనాన్ని రాజ్యసభ చైర్మన్ ఆమోదించారన్న కిరణ్ రిజిజు**

# మహిళల భద్రతకు పెద్దపీట

**మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రాధాన్యం**

**మహిళలను అన్నిరంగాల్లో ఆదర్శంగా నిలిపాం**

**మహిళాభివృద్ధికి తెలంగాణ బ్రాండ్ కావాలి**

**గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నాం**

**మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు**

**అన్నిరంగాల్లో మహిళా రిజర్వేషన్ల కాంగ్రెస్ ఘనతే**

**స్పందన బృందాల ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్**

**హైదరాబాద్, ఏప్రిల్ 27(ప్రజావినికిడి):** అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు, చిన్నారులకు రక్షణ మొదటి ప్రాముఖ్యతగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏ దేశంలో, నగరంలో వీరికి రక్షణ ఉంటుందో.. అక్కడ అభివృద్ధి ఎక్కువగా జరుగుతుందన్నారు. మహిళలు, చిన్నారుల భద్రత కోసం హైదరాబాద్ పోలీసులు ప్రత్యేక కార్యక్రమం**మిగతా 2లో...**




# 46.9 డిగ్రీలు

**దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రత...**


**అకోలాలో 46.9 డిగ్రీలు నమోదు**

**నాగ్‌పూర్, విదర్భలోని పలు ప్రాంతాల్లో తీవ్రమైన వేడిగాలులు**

**దేశంలోని అన్ని ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు**

**అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని సూచన**

**అకోలా ఏప్రిల్ 27(ప్రజావినికిడి):** మహారాష్ట్రలోని అకోలా జిల్లాలో దేశంలోనే అత్యధికంగా 46.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నాగ్‌పూర్, విదర్భలోని పలు ప్రాంతాల్లో తీవ్రమైన వేడిగాలులు వీచాయి. ఈ సంవత్సరం మార్చి నెల నుంచే ఎండలు మండిపోతున్నాయి. ఈ ఏప్రిల్ నెలలో ఉష్ణోగ్రతలు దాదాపు అన్ని ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటాయి. **2లో...**



# ఇరాన్ ప్రయోజనాలకు ప్రాముఖ్యత ఇస్తాము

**: రష్యా అధ్యక్షుడు పుతిన్**



**యుద్ధ పరిణామాలు సహా పలు అంశాలపై చర్చ ?**

**పుతిన్‌తో ఇరాన్ విదేశాంగ మంత్రి భేటీ**

**జాతీయ భద్రతా సలహాదారులతో భేటీకానున్న ట్రంప్**

**చర్చలు కావాలంటే వారే రావాలని వ్యాఖ్యలు**

**ఇజ్రాయిల్‌తో ప్రత్యక్ష చర్చలను తోసిపుచ్చిన హిజ్బుల్లా**

**వాషింగ్టన్, టెహ్రాన్ ఏప్రిల్ 27(ప్రజావినికిడి):** యుద్ధ పరిణామాలపై చర్చించేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సమావేశం కావడం మంచి అవకాశమని ఇరాన్ విదేశాంగ మంత్రి అరగ్చి వ్యాఖ్యానించారు. పుతిన్‌తో చర్చలు జరిపేందుకు సెయింట్ పీటర్స్‌బర్గ్‌కు చేరుకున్న ఆయన ఇరాన్ ప్రభుత్వ మీడియాతో మాట్లాడారు. పశ్చిమాసియాలో యుద్ధంతో పాటు తాజా పరిణామాలు అలాగే ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, ప్రాంతీయ అంశాలపై కూడా చర్చలు జరపనున్నట్లు తెలిపారు. **మిగతా 2లో...**

# ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీన్ ప్రమాణం

**ప్రమాణం చేయించిన మండలి చైర్మన్ గుత్తా**

**హాజరైన సిఎం రేవంత్ తదిరులు**



**హైదరాబాద్ ఏప్రిల్ 27(ప్రజావినికిడి):** ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. గవర్నర్ కోటాలో కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా నియమిస్తూ ప్రభుత్వం**మిగతా 2లో...**

# కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**ఏపీలో ఇంధన కొరతపై చంద్రబాబు మరోసారి టెలీకాన్ఫరెన్స్**

**రాష్ట్రంలో ఇంధన కొరతపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**క్షేత్రస్థాయిలో సరఫరాను పర్యవేక్షించాలని కలెక్టర్లకు ఆదేశం**

**ప్రతీ 3 గంటలకు నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులకు సూచన**

**అమరావతి ఏప్రిల్ 27(ప్రజావినికిడి):** రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు ఆయన సోమవారం నాడు కూడా ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. **2లో...**



# సహజీవనం చేసి, విడిపోయేటప్పుడు లైంగిక దాడి అంటే ఎలా?

**: సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**

**పరస్పర అంగీకారంతో కూడిన సహజీవనానికి, లైంగిక నేరాలకు తేడా ఉందన్న కోర్టు**

**కలిసి జీవించి, బిడ్డను కని, ఇప్పుడు అత్యాచారం అంటున్నారని వ్యాఖ్య**

**ఇది సహజీవనానికి సంబంధించిన కేసు అన్న సుప్రీంకోర్టు**


2లో.

# సహజీవనం చేసి, విడిపోయేటప్పుడు లైంగిక దాడి అంటే ఎలా?

**: సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిలీ ఏప్రిల్ 27(ప్రజావినికిడి):**
పెళ్లి చేసుకుంటానని చెప్పి తనపై అత్యాచారం, లైంగిక దాడికి పాల్పడ్డాడని ఒక వ్యక్తిపై ఆరోపణలు చేస్తూ ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పరస్పర అంగీకారంతో కూడిన సహజీవనానికి, నేరపూరిత లైంగిక నేరాలకు మధ్య తేడాను కోర్టు నొక్కి చెప్పింది. ఒక బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత తన సహజీవన భాగస్వామిపై సదరు మహిళ లైంగిక దాడికి పాల్పడ్డాడంటూ పిటిషన్ వేసింది.

పరస్పర అంగీకారంతో ఏర్పడిన ఆ బంధం వీగిపోయిన తర్వాత అది లైంగిక దాడి ఎలా అవుతుందని జస్టిస్ బీవీ నాగరత్న కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు సహజీవనానికి సంబంధించినదని, వివాహం కాకుండానే మహిళ బిడ్డకు కూడా జన్మనిచ్చిందని తెలిపారు.



కానీ ఇప్పుడు ఆమె దాడి, అత్యాచారం అంటోందని అన్నారు. సమ్మతితో ఏర్పడిన బంధం చివరకు దాడిగా ఎలా మారిందని ప్రశ్నించారు. వివాహ ప్రస్తావన లేకుండా ఏర్పడిన బంధాల్లో ఉన్న సమస్యలు ఇవేనని, కొన్నేళ్లపాటు కలిసి ఉన్న ఆ మహిళ ఇప్పుడు ఫిర్యాదు చేయడమేమిటని ప్రశ్నించారు.

పిటిషనర్ తరఫు న్యాయవాది మాట్లాడుతూ, నిందితుడు ఆ మహిళను కలిసినప్పుడు ఆమె వయస్సు పద్దెనిమిది అని, అప్పుడు ఆమె ఒక వితంతువు అని కోర్టుకు తెలిపారు. అతడికి కూడా అప్పటికే పెళ్లి అయిపోయిందని, కానీ ఆ విషయాన్ని దాచిపెట్టి అతడు సంబంధాన్ని కొనసాగించాడని పేర్కొన్నారు. ఇతర మహిళలను కూడా అతడు ఇలాగే మోసం చేశాడని అన్నారు.

అయితే, ఆమె పెళ్లి చేసుకోవడానికి బదులు కలిసి జీవించడానికి ఎందుకు అంగీకరించిందని ఈ సందర్భంగా న్యాయమూర్తి ప్రశ్నించారు. పరస్పర అంగీకారంతో కూడిన సంబంధం లైంగిక దాడి కాదని స్పష్టం చేశారు. అలాగే మహిళ పరిస్థితిపై న్యాయమూర్తి సానుభూతి వ్యక్తం చేశారు. ఆ బిడ్డ పోషణ కోసం భరణం కోరవచ్చని సూచించారు. ఈ సమస్యను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చని అన్నారు.

# మహిళల భద్రతకు పెద్దపీట

**మొదటిపేజీ తరువాయి**
నిర్వహించారు. మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో స్పందన బృందాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల భద్రతకు పెద్దపీట వేసింది. గతంలో షీ టీమ్స్ ఏర్పాటు చేస్తే.. 'స్టాండ్ విత్ హర్' అని ప్రత్యేక కార్యక్రమం చేపట్టాం. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్ పోలీసులు స్పందన పేరుతో మరో కార్యక్రమం తీసుకొచ్చారు. వారికి తక్షణ రక్షణ కోసం ఈ టీమ్స్ పని చేస్తాయి. మహిళలు, చిన్నారుల రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం ముందుంది అని చెప్పేందుకే నేను ఈ కార్యక్రమానికి హాజరయ్యానని సీఎం అన్నారు. అమెరికా లాంటి దేశాల్లోనే మహిళలకు ఓటు హక్కు వచ్చేందుకు ఎన్నో ఏళ్లు పట్టింది. స్వాతంత్ర్యం రాగానే భారత్‌లో మహిళలకు నెహ్రూ సమాన హక్కు కల్పించారు. ఇప్పుడు అన్ని రంగాల్లో మహిళలు ఉన్నత స్థాయిల్లో ఉన్నారు. కానీ ఇంకా కొన్ని చోట్ల వారిపై వివక్ష ఉంది. కానీ మనదేశంలో దేశ ప్రధాని గా, లోక్ సభ స్పీకర్ గా, రాష్ట్రాల గవర్నర్లు, న్యాయమూర్తులు గా మహిళలకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చింది..మహిళా విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల్లో కూడా మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చి పరిపాలన లో కాంగ్రెస్ పార్టీ భాగస్వామ్యం చేసిందన్నారు. చట్టసభల్లో మహిళల రిజర్వేషన్ల కోసం 2013 లోనే బిల్లును కాంగ్రెస్ ఆమోదించిందని గుర్తు చేశారు. ఇప్పటికి కొన్ని విషయాల్లో మహిళలపైన వివక్ష ఉంది.. ం ా ష్ట్ర ం అభివృద్ధి జరగాలంటే మహిళలకు రక్షణ కల్పించాలి, పిల్లలకు భద్ర త ఇవ్వాలని మా ప్రభుత్వం భావించిందన్నారు. స్పందన ద్వారా తక్షణమే బాధిత మహిళలకు మానసిక భద్రత కల్పిస్తారు.. సమస్య వచ్చినప్పుడు నా పక్కన నిలబడుతుందన్న విశ్వాసాన్ని మా ప్రభుత్వం కల్పిస్తోంది.. తెలంగాణ రాష్ట్రంలో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్న సందేశం ఇవ్వడం కోసం నేను ఈ కార్యక్రమంలో పాల్గొన్నాను.. సమస్య వచ్చిన తర్వాత పరిష్కరించడం కాదు.. అసలు సమస్యనే రాకుండా చూడాల్సిన సామాజిక బాధ్యత మనపైన ఉందన్నారు. మహిళల బాధలో అండగా నిలబడి ధైర్యాన్ని ఇచ్చే సామాజిక బాధ్యత అందరిపైన ఉందని, ప్రభుత్వ ప్రతి సంక్షేమ కార్యక్రమాల్లో మహిళలకు పెద్ద పీట వేస్తున్నాం అని వివరించారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళలపేరుతో ఇస్తున్నాం..

మహిళకు ఆర్థిక స్వాలంభన వచ్చినప్పుడు కుటుంబం సమాజంలో నిలబడుతుంది..మహిళా సాధికారిత ను



అమలు చేయడం ముఖ్యం.. 67 లక్షల మంది స్వయం సహాయక మహిళా సంఘాలకు 60 వేల కోట్ల రూపాయల బ్యాంక్ రుణాలను అందజేశాం..రాష్ట్రంలోని కోటీ మంది మహిళలకు సారె పేరుతో ఇందిరమ్మ చీరలు ఇచ్చాం..

28 నెలల్లో మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం 10 వేల కోట్లు ఖర్చు చేసింది.. ఉ చి త బస్సు ప్రయాణాన్ని పకడ్బందీగా అమలు చేయడం వల్ల ఆడబిడ్డలకు 10 వేల కోట్లు ఆదా చేసుకున్నారు..

స్వయం సహాయక సంఘాలకు 1000 బస్సులను కొనిచ్చి ఆర్టీసీకి లీజు ఇప్పించాం.. 1000. మెగావాట్ల సోలార్ ఎనర్జీ ప్లాంట్ల ను స్వయం సహాయక మహిళలకు ఇప్పించాం.. ప్రభుత్వ ఆఫీసుల్లో ఇందిరమ్మ క్యాంటీన్లను స్వయం సహాయక మహిళలతో ఏర్పాటు చేయించాం.. అన్ని జిల్లాల్లో స్వయం సహాయక మహిళా సంఘాలకు భవనాలు ఏర్పాటు చేశామని సిఎం రేవంత్ అన్నారు. నారాయణపేటలో స్వయం సహాయక మహిళా సంఘాలతో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయించాం..

26 వేల ప్రభుత్వ పాఠశాలల నిర్వహరణను మహిళా సంఘాలకే అప్పగించాం..26 లక్షల ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల స్కూల్ యూనిఫామ్ లు కుట్టే బాధ్యతను స్వయం సహాయక మహిళలకు ఇచ్చాం..హైటెక్ సిటీ దగ్గర 1000 కోట్ల విలువ చేసే మూడున్నర ఎకరాల్లో మహిళా శక్తి స్టాల్స్ ను ఏర్పాటు చేశాం.. అమెజాన్ తో ఒప్పందం చేసుకుని ఆడబిడ్డల తయారు చేసే ఉత్పత్తులను అమ్మే విధంగా చేశాం.. 2034 నాటికి వన్ ట్రిలియన్ , 20247 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ గా చేయాలని ప్రభుత్వం లక్ష్యం గా పెట్టుకుందని,ఇది జరగాలంటే మహిళలకు భద్రత ఉండాలని సిఎం అన్నారు. సమాజం నిలబడాలంటే మహిళలు తమ కాళ్లపైన తాము నిలబడాలి.. ఎంత ఆర్థిక ప్రగతి సాధించినా పిల్లలు సరైన దారిలో నడవకపోతే అంతా వృథా.. పంజాబ్ లాంటి రాష్ట్రంలో మన కళ్ల ముందే డ్రగ్స్ వల్ల యువత నిర్వీర్యం అయింది..

వ్యసనాలబారి న పడి ఆ రాష్ట్రం కోలుకోని స్థితిలో ఉంది.. స్కూల్స్ ముందు చిన్న చిన్న దుకాణాల్లో గంజాయి అమ్ముతున్నారు.. మత్తుకు బానిసలైన వారు, గంజాయి తీసుకుంటున్న వారే ఎక్కువ మంది మహిళలు, చిన్న పిల్లలపైన అకృత్యాలకు పాల్పడుతున్నారు.. ఈ గ ల ఫోర్స్ ను మా ప్రభుత్వం తీసుకువచ్చి డ్రగ్స్ పైన కఠినంగా వ్యవహరిస్తోంది.. ఎంత పెద్ద వారు ఉన్నా, సెలబ్రేటీల్స్ ఉన్నా , ప్రజా ప్రతినిధులు ఉన్నా వదలకుండా అరెస్టు చేస్తున్నాం.. ఇటీవల డ్రగ్స్ కేసులో ప్రజాప్రతినిధులను కూడా అరెస్టు చేశాం.. గంజాయి, డ్రగ్స్, మద్యం బానిసల వల్ల జరిగే క్రైమ్స్ పైన పీస్ కమిటీ సభ్యులు దృష్టి పెట్టాలి.. మతకల్లోలాలకే కాకుండా పీస్ కమిటీలను విస్తరించాలి.. పాఠశాలల్లో చేరే సమయంలో డ్రగ్స్ తీసుకోమని సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలి.. డ్రగ్స్ , గంజాయి పైన మాట్లాడాల్సిన అవసరం ఇప్పుడు ఉంది.. డ్రగ్స్ పునరావాస కేంద్రాలను కూడా పెంచుతున్నాం.. బాధ్యతను నిర్వహించకపోతే సమాజానికి అన్యాయం చేసినవాళ్లం అవుతాం.. మత్తును వదిలించాల్సిన అవసరం ఉంది.. ఎంత వారున్నా, సెలబ్రేటీస్ ఉన్నా ప్రజల మధ్య శిక్షిస్తే సందేశాన్ని ఇచ్చి వాళ్లం అవుతాం.. అని అన్నారు. భయం, బాధ్యత లేనప్పుడు విచ్చలవిడితనం వస్తుంది.. దీన్ని ప్రభుత్వం సహించదు.. నేరగాళ్ల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది..

ఎంత పెద్ద కుటుంబమైనా, రాజకీయ నాయకుడైనా, ఉన్నతాధికారుల కుటుంబమైనా నేను కేర్ చేయను.. డ్రగ్స్ ను నియంత్రించాల్సిందే.. తెలంగాణ రాష్ట్రం అంటే మహిళల రక్షణ కు పర్యాయ పదం గా తీర్చిదిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, ఎంపిలు అనిల్ కుమార్ యాదవ్, వేం నరేందర్ రెడ్డి, డిజిపి శివప్రసాద్ రెడ్డి, నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో దైన్యంగా రైతుల పరిస్థితి

రాష్ట్రంలో ఏ[illegible]గుతోందో అర్థం కావడం లేదు. తెలంగాణ గురించి ఎంపీ తేజస్వి సూర్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్, భాజపా ఎంపీలు ఒక్కమాట మాట్లాడలేదు. బీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభలో ఉండి ఉంటే రణరంగం సృష్టించేవాళ్లు. కాళేశ్వరంపై రాజ్యసభలో సీఆర్ పాటిల్ మాట్లాడితే సురేశ్‌రెడ్డి గట్టిగా ఖండించారు. తెలంగాణ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్, భాజపా నేతలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన సమయంలో.. హైదరాబాద్ విషయంలో రాజీ పడాలని సోనియా గాంధీ ఎన్నో సార్లు చెప్పారు. కానీ.. నేను ఎప్పుడూ రాజీ పడలేదు..అది నా చిత్తశుద్ధి అని కేసీఆర్ అన్నారు.బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. డీలిమిటేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా బ్రిటిషర్లు భారత్, పాకిస్థాన్‌ను వేరుచేసినట్టు అత్యంత చెత్త విధానంతో ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను వేరుచేశారంటూ తేజస్వి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలోనే ఉన్న కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సహా 16మంది రాష్ట్ర ఎంపీలు ఎవరూ దానిపై కనీసం అభ్యంతరం తెలుపకుండా మౌనంగా ఉన్నారని.. అదే పార్లమెంట్‌లో మన ఎంపీలు ఉండుంటే తేజస్వి సూర్య మాట్లాడిన మాటలకు రణరంగం చేసేవాళు అని పార్టీ అంతర్గత సమావేశంలో అభిప్రాయపడ్డారు.

ఈ 16 మంది కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణలో పుట్టలేదా? వాళ్లకు తెలంగాణ పౌరుషం లేదా? అని ప్రశ్నించారు. ఎంపీ తేజస్వి సూర్య అనే వెధవ మాట్లాడిన మాటలను ఎందుకు ఎండగట్టలేదని నిలదీశారు. అదే



ఒక్క బీఆర్ఎస్ ఎంపీ ఉన్నా పార్లమెంట్‌లో క్షమాపణ చెప్పించేటోళ్లమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండి పౌరుషంగా లేకుండా వ్యవహరించారని మండిపడ్డారు. ఒకప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని వ్యవసాయ రంగం నుంచి ఇతర అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా నిలబెట్టామని కేసీఆర్ తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం భూముల కబ్జాల్లో నంబర్‌వన్, కూలగొట్టడంలో నంబర్‌వన్‌గా నిలబట్టే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయలేని స్థితిలో చేతకానితనంతో ఉన్నదని మండిపడ్డారు. ధాన్యం కొనుగోళ్లు లేకపోవడం వల్ల రైతన్నలు పడుతున్న ఇబ్బందులు చూస్తుంటే తీవ్రంగా బాధ అవుతుందని అన్నారు. చిల్లర కూతలు, చిల్లర మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి, మంత్రులను చూస్తే జాలి వేస్తుందని అన్నారు. ఇక ఈ అంతర్గత సమావేశంలోనే జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ కార్యవర్గానికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని పార్టీ జనరల్ సెక్రటరీగా ప్రకటించారు.

# కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**మొదటిపేజీ తరువాయి**
ఇంధన సరఫరాను సాధారణ స్థితికి తెచ్చేందుకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.
కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు తక్షణమే ఆయిల్ డిస్పాచ్ సెంటర్లకు స్వయంగా వెళ్లి సరఫరాను పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. జిల్లాల్లో పరిస్థితులను ఆర్టీజీ సెంటర్ ద్వారా నిరంతరం గమనిస్తూ, ప్రతీ 3 గంటలకు ఒకసారి తనకు నివేదిక అందించాలని మంత్రులను, అధికారులను ఆదేశించారు. ఆయిల్ డిపోల నుంచి రిటైల్ బంకులకు ట్యాంకర్లు ఎలాంటి జాప్యం లేకుండా చేరేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఎవరైనా బ్లాక్ మార్కెట్‌కు పాల్పడినా, కృత్రిమ కొరత సృష్టించాలని చూసినా వారిపై కఠిన చర్యలు తప్పవని చంద్రబాబు హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.ఈ టెలీకాన్ఫరెన్స్‌లో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పలు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సివిల్ సప్లైస్ ఉన్నతాధికారులు, పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 46.9 డిగ్రీలు

**మొదటిపేజీ తరువాయి**
దీనితో ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు.ఈ వారం మొత్తం దేశంలోని అనేక ప్రాంతాల్లో రికార్డుస్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని నాగ్‌పూర్‌లోని వాతావరణ శాఖ తెలిపింది. ఈ సంవత్సరం గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45 నుంచి 46 డిగ్రీల వరకు చేరుకోవచ్చని, కొన్ని ప్రాంతాల్లో 47 డిగ్రీలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం దేశంలోనే అత్యధికంగా అకోలాలో 46.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు తెలిపింది. అమరావతి (మహారాష్ట్ర)లో 46.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వెల్లడించింది.వాతావరణ శాఖ డేటా ప్రకారం, వార్ధాలో 46.4 డిగ్రీలు, యవత్మాల్‌లో 46 డిగ్రీలు, నాగ్‌పూర్‌లో 45.4 డిగ్రీలు, చంద్రాపూర్‌లో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. విదర్భ ప్రాంతంలో తీవ్రమైన వడగాలులు వీచాయని తెలిపింది. ఈ ప్రాంతంలో మంగళవారం వరకు ఈ వడగాలుల ప్రభావం ఉంటుందని హెచ్చరించింది. అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మధ్యాహ్న సమయాల్లో బయటకు రాకూడదని అధికారులు సూచించారు.

# బీజేపీలో ఆప్ ఎంపీల విలీనానికి రాజ్యసభ ఆమోదం

**న్యూఢిలీ ఏప్రిల్ 27(ప్రజావినికిడి):**
జాతీయ రాజకీయాల్లో పెను సంచలనం నమోదైంది. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులు అధికారికంగా బీజేపీ పార్లమెంటరీ పార్టీలో విలీనమయ్యారు. ఈ మేరకు రాజ్యసభ చైర్మన్ ఈ విలీనాన్ని ఆమోదించినట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు.
బీజేపీలో చేరిన ఏడుగురు ఎంపీలు ఎంతో క్రమశిక్షణ కలిగిన వారని, పార్లమెంటరీ నిబంధనలకు లోబడి పనిచేసే వారంటూ కిరణ్ రిజిజు కొనియాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని వారిని ఆహ్వానించిన మంత్రి, ఇదే సమయంలో విపక్షాల 'ఇండి' కూటమిపై విరుచుకుపడ్డారు. తుక్డే-తుక్డే ఇండి అలయన్స్‌కు గుడ్ బై చెప్పే సమయం వచ్చింది అంటూ రిజిజు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి.

# ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీన్ ప్రమాణం

**మొదటిపేజీ తరువాయి**
ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు సాధారణ పరిపాలన శాఖ ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రమాణస్వీకారం అనంతరం ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. తనకు మంత్రి పదవిపై ఆశ లేదని వ్యాఖ్యానించారు. పదవులు అనేవి శాశ్వతం కాదని స్పష్టం చేశారు. ఒకాయన తాను పోరాడాతానా లేదా అని అన్నారని.. తాను పోరాడి చూపిస్తానని చెప్పుకొచ్చారు. గతంలో తనపై అనేక కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయిన తన పని ఆగలేదని.. కొనసాగుతోందని స్పష్టం చేశారు. వివాదాస్పద సమస్యకు పరిష్కారం లభించిందని అన్నారు. లక్ష్యాలను ఎంచుకొని పనిచేస్తానని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యమకారుల సమస్యలు, ఆదివాసుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని అన్నారు. ఇప్పటివరకు చేస్తున్న పనిని సమర్థవంతంగా పూర్తి చేయడానికి తనకు ఎమ్మెల్సీ ఉపయోగపడుతుందని వెల్లడించారు. జయశంకర్‌కు ఇచ్చిన మాట ప్రకారం ముందుకు పోతానని తెలిపారు. గతంలో ఏ రకంగా తన జీవన శైలి ఉందో.. భవిష్యత్తులో కూడా అదేవిధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను నిలబడతానని.. వారికి ఎప్పుడు అందుబాటులో ఉంటానని కోదండరాం పేర్కొన్నారు మంత్రి అజారుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీగా తనను ప్రతిపాదించిన కాంగ్రెస్ అధిష్ఠానానికి, మంత్రి మండలికి, పీసీసీకి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. మైనార్టీల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానన్నారు. రాజకీయాల్లో, జీవితంలో ఎత్తుపల్లాలు వస్తుంటాయి. అన్నింటినీ అధిగమిస్తూ ముందుకు సాగాలి. జూబ్లీహిల్స్‌లో ముస్లింల ఓట్ల కోసమే మంత్రి పదవి ఇచ్చారనేది వాస్తవం కాదు. సీఎం రేవంత్‌రెడ్డి మొదట్నుంచీ మైనార్టీలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు.

# ఇండియాన్యూజిలాండ్ మధ్య ఎఫ్‌టిఎ ఒప్పందం

**మొదటిపేజీ తరువాయి**
వృత్తి నైపుణ్య ఐటి ప్రతిభావంతులకు ఉద్యోగ ఉపాది అవకాశాలు మెరుగుపడుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటి ఎఫ్‌టిఎతో న్యూజీలాండ్‌కు భారతీయ ఎగుమతులపై నూటికి నూరుశాతం సుంకం రహిత పరిస్థితి ఏర్పడుతుంది. ఇదే విధంగా వ్యవసాయ ఉత్పత్తులు, పెట్టుబడుల అనువైన వాతావరణం నెలకొంటుందని ప్రధాని పేర్కొన్నారు.కార్మిక రంగ ప్రోత్సాహక రంగాలైన జవుళి, లెద ర్, పాదరక్షలు, వజ్రాలు , నగలు , ఇంజనీరింగ్ సరుకులు , ప్రాసెస్డ్ ఫుడ్స్ రంగాలలో పరస్పర పెట్టుబడులకు సామరస్య వేదిక ఏర్పడుతుంది. అయితే విదేశీ వ్యవసాయ ఉత్పత్తుల రాకతో దేంలోని రైతు ప్రయోజనాలు దెబ్బతినకుండా పలు చర్యలు తీసుకున్నారు. అక్కడి నుంచి వచ్చే వ్యవసాయ ఉత్పత్తులపై ఎటువంటి మినహాయింపులు వెలువరించలేదు. కట్టుదిట్టమైన వ్యాపార భద్రతా చర్యలకు దిగినట్లు వాణిజ్య మంత్రి తెలిపారు. ఎఫ్‌టిఎతో మైలురాయితో పలు మేలుమలుపులు, ఐటి రంగంలో భారతీయ నిపుణులకు 5000 ప్రత్యేక వీసాలు దక్కుతాయి, సాల ఉత్పత్తులు ఉల్లిపాయలపై డ్యూటీ మినహాయింపు . దీనితో ఎగుమతులకు ఊతం న్యూజిలాండ్ పాపులర్ బ్రాండ్ వైన్స్, మద్యం విరివిగా దొరుకుతుంది. బ్లాక్‌బెర్రీలు ప్రవేశిస్తాయి, ఈ ఒప్పందం ఇరుదేశాల ప్రముఖ కంపెనీలకు ఉపయోగపడటమే కాకుండా , సామాన్య ప్రజలకు కూడా ఉపయుక్తం అవుతుంది, ఇప్పుడు పలు ఆంక్షలు వీడటంతో న్యూజిలాండ్ ఉత్పత్తులు, అనేక రకాల సరుకులు భారతీయ మార్కెట్లలోకి విరివిగా చేరుకుంటాయి, న్యూజిలాండ్‌కు చెందిన ప్రఖ్యాత రకం ఉన్ని స్వెట్టర్లు, పలు రకాల వస్త్రాలు బారతదేశంలో ఇకపై చౌకగా లభించేందుకు వీలేర్పడుతుంది.

# ఇరాన్ ప్రయోజనాలకు ప్రాముఖ్యత ఇస్తాము

**మొదటిపేజీ తరువాయి**
పాకిస్తాన్, ఒమన్, దేశాల్లో పర్యటన అనంతరం ఆయన రష్యాలో పర్యటిస్తున్నారు. పశ్చిమాసియాలో యుద్ధాన్ని అంతమొందించే లక్ష్యంతో జరగాల్సి వున్న రెండో దశ శాంతి చర్చలపై అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో పాక్ అగ్ర నాయకత్వంతో ఫలవంతమైన చర్చలు జరిగాయని వ్యాఖ్యానించారు. ఆదివారం సాయంత్రం పాక్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్‌తో భేటీ ముగిసిన అనంతరం అరగ్చి మాస్కో చేరుకున్నారు.ఇదిలావుండగా, మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన భద్రతా సలహాదారులతో ఇరాన్ యుద్ధంపై చర్చిస్తున్నారు. తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై జాతీయ భద్రతా బృందంతో, విదేశీ విధాన బృందంతో ట్రంప్ చర్చలు జరుపుతారని అమెరికా గ్లోబల్ వ్యవహారాల విలేకరి బారక్ రావిద్ అంతకుముందు చెప్పారు. టెహ్రాన్ ప్రతిపాదించిన కొత్త ఒప్పందం అమెరికా విధించిన పరిమితులను చేరుకోలేకపోయిందని పేరు వెల్లడించని ఇరువురు అమెరికా అధకారులు వ్యాఖ్యానించారు. ఆ నేపథ్యంలో ట్రంప్ చర్చలు జరుగుతున్నాయి. హార్ముజ్‌ను తిరిగి తెరవడంపై అదే సమయంలో అమెరికా విధించిన నావికా దిగ్బంధనాన్ని ఎత్తివేయడంపై ప్రధానంగా ఆ ఒప్పందం దృష్టి కేంద్రీకరించింది. అయితే ఇస్లామాబాద్ వచ్చిన ఇరాన్ విదేశాంగ మంత్రి అరగ్చి అమెరికా ప్రతినిధి బృందాన్ని కలుసుకోకుండా వెళ్లడంతో ట్రంప్ కూడా అమెరికా బృందాన్ని వెళ్లవద్దంటూ ఆదేశాలు జారీ చేశారు. 'ఇరాన్ చర్చలు కావాలనుకుంటే వారే మా వద్దకు వస్తారు, లేదా మాకు ఫోన్ చేస్తారు.' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఉభయపక్షాల మధ్య చర్చలు ప్రతిష్టంభనలో పడిన నేపథ్యంలో ఈ పరిస్థితికి కారణం అమెరికానే అని ఇరాన్ దౌత్యవేత్త ఒకరు వ్యాఖ్యానించారు.

**హార్మూజ్ తెరుస్తాండఅయితే:**అణు ఒప్పందం లేకుండానే హార్మూజ్‌ను తిరిగి తెరిచేందుకు ఇరాన్ ప్రతిపాదించింది. ఈ మేరకు కొత్త ప్రతిపాదనను పాకిస్తాన్‌కు అందచేసింది. అయితే అదే సమయంలో తమపై అమలు చేస్తున్న బ్లాకేడ్‌ను వెంటనే ఎత్తివేయాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. ఈ ప్రతిపాదన వివరాలు గురించి తెలిసిన ఇద్దరు అమెరికా అధికారులు ఈ అంశాలను వెల్లడించారు. వారు తమ పేర్లు వెల్లడించడానికి ఇష్టపడలేదు. కొత్త ప్రతిపాదన పాకిస్తాన్ నుండి అమెరికా చేతికి అందింది. అయితే ఈ ప్రతిపాదనకు ట్రంప్ సుముఖంగా లేరని తెలుస్తోంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
మంగళవారం 28 ఏప్రిల్ 2026

# జైపూరి కాలనీ చౌరస్తాలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**కోట్ల గొంతులను ఏకం చేసింది గులాబీ జెండా..**

**తెలంగాణ గడ్డ ఉన్నంతవరకు ఇక్కడి ప్రజలు కేసీఆర్ ను మర్చిపోరు..**

**స్వరాష్ట్రాన్ని సాధించే వరకు గులాబీ జెండాతో కేసీఆర్ వెనుకడుగు వేయలేదు..**



**నాగోల్,(ప్రజావినికిడి):**
కోట్లాది గొంతులను ఏకం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేంతవరకు విశ్రమించకుండా ఉద్యమం చేపట్టిన గొప్ప పార్టీ గులాబీ పార్టీ అని,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో స్వరాష్ట్రాన్ని సాధించేంతవరకు విశ్రమించలేదని
బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్యామల యాదగిరి పసిడిమర్రి శంకర్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా
నాగోల్ జైపూరి కాలనీ చౌరస్తాలో
గులాబీ జెండాను ఎగరవేసిన అనంతరం మాట్లాడారు.నాటి సీమాంధ్ర కుట్రలకు, పాలకుల పనితీరుతో తెలంగాణ ప్రజలు హరిగోసపడుతున్న తీరును చూసి చలించి పోయిన కేసీఆర్ స్వరాష్ట్ర సాధన తోనే తెలంగాణ ప్రజలు బాగుపడతారని భావించి బీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.పార్టీ ఏర్పాటు నుంచి నేటి వరకు తెలంగాణ ప్రజల అభివృద్ధి, సంక్షేమం,భద్రత, ఉద్యోగాలు, ఉపాధి,నీళ్లు, నిధులు వంటి అంశాలపై రాజీలేని పోరాటం చేస్తూనే ఉందని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో సకలజనులను ఏకం చేసి ఉద్యమంలో భాగస్వాములను చేసి,అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని చెప్పారు. 14 ఏళ్ల పాటు ఉద్యమాన్ని ఉధృతంగా నడపడంతో పాటు,రాష్ట్ర ఏర్పాటు అనంతరం పదేళ్లపాటు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని అభిప్రాయపడ్డారు. నాటికి నేటికి గులాబీ పార్టీ లక్ష్యం తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలనే భావనతో పని చేస్తుందని చెప్పారు.ఎవరెన్ని కుట్రలు చేసినా కేసీఆర్ ను మాత్రం ప్రజల గుండెల్లో నుంచి తొలగించలేరని చెప్పారు.రానున్న రోజుల్లో ఖచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని,ప్రజా సంక్షేమాలు, అభివృద్ధి ఫలాలు మనందరికీ అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.గులాబీ పార్టీలో పనిచేస్తున్నందుకు మనమందరం గర్వపడాలని, పార్టీలో ప్రతీ కార్యకర్తకు ప్రత్యేక గుర్తింపు తో పాటు గౌరవం కూడా ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో
బిఆర్ఎస్ అధ్యక్షులు పగిడిమర్రి శంకర్ ఆధ్వర్యంలో జెండా ఎగరవేయడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో నాగోల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సంగీత ప్రశాంత్ గౌడ్,చంద్రశేఖర్ ఆజాద్ గౌడ్, నాగోల్ డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి దుబాయ్ నర్సింగ్,రాహుల్ పోతాని,మహేష్ యాదవ్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సెకండ్ ఏఎన్ఎంల ధర్నాలో చాడా వెంకటరెడ్డి



**హిమాయత్ నగర్,(ప్రజావినికిడి):**
ఉద్యోగాల కొరకు నిర్వహించిన పరీక్షా ఫలితాల కొరకు సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సిన దుస్థితి ఎందుకు ఏర్పడిందని సిపిఐ సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు చాడా వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం పరీక్షా ఫలితాలను విడుదల చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సెకండ్ ఏఎన్ఎంలు చేపట్టిన ధర్నాలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2023వ సంవత్సరములో పరీక్ష రాస్తే 2026వ సంవత్సరం వరకు కూడా ఫలితాలు వెల్లడించకపోవడం ఏమిటన్నారు? గత ప్రభుత్వ కాలంలో పరీక్షల నిర్వహణతో పాటు,ఫలితాలు వెల్లడించడం జాప్యం జరిగేదని ఈ ప్రభుత్వంలో కూడా అలానే జరిగితే రెండిటి మధ్య వ్యత్యాసం ఏముందన్నారు. రెండు దశాబ్దాలుగా కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న వీరు రెగ్యులర్ కొరకు ఎన్నో వ్యాయాప్రాయాసలు పడి పోటీ పరీక్షల్లో పాల్గొంటే ఫలితాలు విడుదల చేయటం ఆలస్యమైన కారణంగా కేవలం రెండు మూడు సంవత్సరాల మాత్రమే రెగ్యులర్ ఉద్యోగం చేసే దుస్థితి ఏర్పడిందన్నారు. గతంలో జరిగిన సెకండ్ ఏఎన్ఎంల పోరాటానికి కూడా సిపిఐగా తాము మద్దతు తెలియజేశామని, భవిష్యత్తులో చేసే పోరాటాలకు కూడా సంపూర్ణ మద్దతు ఇస్తామని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఏఎన్ఎంల డిమాండ్లు అయినా 100% గ్లాస్ శాలరీ,పది లక్షల హెల్త్,10 లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలన్నారు.

### పది రోజుల్లో ఫలితాలు వెల్లడిస్తాం.. బోర్డు చైర్మన్ హామీ

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన అనంతరం ఎం.హెచ్.ఎస్.ఆర్.బి.బోర్డు చైర్మన్ గోపి కాంత్ రెడ్డి పది రోజుల్లో ఎంపీహెచ్ఏ (ఫిమేల్) ప్రొవిజనల్ లిస్ట్ ను విడుదల చేస్తామని ఏఐటీయూసీ నాయకులకు లిఖితపూర్వక హామీ ఇచ్చారు. వారు ఇచ్చిన వినతి పత్రానికి అఫీషియల్ మెయిల్ నుండి ఏఐటియుసి మెయిల్ కు అధికారికంగా ప్రకటన రూపంలో తెలియజేశారు.ఈ సందర్భంగా సెకండ్ ఏఎన్ఎంలు, ఏఐటియుసి నాయకులు బోర్డు చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు,కౌన్సిల్ సభ్యులు రాజమౌళి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయిని శ్యామల, రాష్ట్ర కార్యదర్శులు పి. జయమ్మ, హారతి, అశ్విని,రాణి,లత సంతోషిని, ఉపాధ్యక్షులు టి జయమ్మ,ఝాన్సీ రాణి,యాదలక్ష్మి, దేవి,రాణి,కవిత తదితరులు పాల్గొన్నారు.

# మాయలోడు వీడు "బస్సులో.. బస్సు స్టాండ్ లో అడ్డా"!

**మాయమాటలతో మభ్యపెట్టి 33.5 గ్రాముల బంగారం అపహరణం..**

**నిందితుడి అరెస్ట్.. ఒక బంగారు చైన్ నాలుగు బంగారు ఉంగరాలు స్వాధీనం..**

**కేసు వివరాలను వెల్లడించిన పోలీస్ అధికారులు**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
బస్టాండ్ ను బస్సులలో తోటి తోటి ప్రయాణికులు ఈ మాయలోడి టార్గెట్..ఆర్టీసీ బస్టాండ్ అడ్డగా చేసుకుని ఓ వ్యక్తి మాయ మాటలలోకి తీసుకెళ్లి బంగారు ఆభరణాలను అపహరించుకు వెళ్లాడు.ఈ సంఘటన ఈ నెల 18వ తేదీన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో చోటుచేసుకుంది. మాటలతో పరిచయం చేసుకుంటూ పక్కవారిని మభ్యపెట్టి సొమ్ములను దోచుకుంటున్న నిందితుడిని షాద్ నగర్ పోలీసులు చాకచక్యంగా కేసు ను ఛేదించారు.నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.దానితోపాటు నిందితుడు నుంచి ఒక బంగారు చైన్ నాలుగు ఉంగరాలను స్వాధీనం పరుచుకున్నారు.

**పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..**

ఫరూక్ నగర్ మండలం బూర్గుల గ్రామానికి చెందిన లింగారం నరేష్ అనే వ్యక్తి తన ఆరోగ్యం బాలేనందువలన హైదరాబాద్ కు వెళ్లడానికి షాద్ నగర్ బస్టాండ్ కు చేరుకున్నాడు.
ఇంతలోనే షాద్ నగర్ బస్టాండ్ లో అడ్డగా చేసుకుని తన పనులు కాని చేస్తున్న మాయలోడు బాధితుడికి తారసపడ్డాడు.తాను ఏమి పని చేస్తుంది..చెప్పుకుంటూ పరిచయం చేసుకుంటూ బాధితుడి పని గురించి అడిగాడు. అనంతరం మా ఆఫీస్ లో మంచి జాబ్ ఆఫర్ ఉంది..మీకు ఇష్టమైతే రండి వివరంగా చెప్తాను అని నమ్మబలికాడు.దానితోపాటు నా రూమ్ పక్కనే ఉండి అక్కడ మాట్లాడుకుందామని మాయ చేశాడు.అనంతరం బాధితుడు నరేష్ తో ఆ వ్యక్తి మభ్య పెట్టే మాటలను చెప్పాడు.అంతలోని వాష్ రూమ్ కి వెళ్ళాలని బాధితుడు నరేష్ అనడంతో తన వద్ద ఉన్న బంగారు ఆభరణాలను ఇక్కడ పెట్టి వెళ్లిన నేను చూసుకుంటాను అని అన్నాడు. బంగారంతో లోపలికి పోతే బాగుండదు.ఇక్కడే నేనున్నాను కదా నా రూమ్ ఇక్కడే కదా అని నమ్మించాడు.అనంతరం నరేష్ వాష్ రూమ్ కు వెళ్ళగానే ఆ నిందితుడు 33.5 గ్రాముల బంగారు చైన్,ఉంగరాలు అపహరించుకు వెళ్లాడు.అనంతరం బయటకు వచ్చిన నరేష్ కు ఆ వ్యక్తి కనిపించకలేదు.. తన బంగారు ఆభరణాలు చోరీ జరిగింది అని గ్రహించి పోలీస్ స్టేషన్ లో ఈ నెల 18 న స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.బాధితుడు లింగారం నరేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు పలుకోణాలలో దర్యాప్తును చేపట్టారు.

**బాధితుడు ఫిర్యాదు మేరకు నిందితుడు బిక్షపతి అరెస్ట్**

ఈ కేసు ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న షాద్ నగర్ పోలీసులు (27వ తేదీన)షాద్ నగర్ డీసీపీ సిహెచ్ శిరీష,ఏసిపి లక్ష్మీనారాయణ,సీఐ సీతారాం నేతృత్వంలో ఐడి పార్టీ కానిస్టేబుల్ ఆధునిక టెక్నాలజీతో నిందితుడు బిక్షపతి ని అరెస్టు చేశారు.

**మాయమాటలకు పడవద్దు**

ముఖ్యంగా మాయమాటలు చెబుతూ అది ఇప్పిస్తాం అది చేస్తాం.. నమ్మబలికి ఉన్నదంతా దోచుకొని వెళ్లే సంఘటనలు కొన్ని జరుగుతున్నాయని అలాంటి మాయమాటలు చెప్పే వ్యక్తి మాటలను నమ్మకండి అని షాద్ నగర్ పోలీసులు సూచించారు. అలాగే బస్టాండ్ లలో అడ్డంగా చేసుకొని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఈ విధంగా పాల్పడుతున్నారని..అపరిచితుల వ్యక్తులను..వారి మాటలను నమ్మవద్దని పోలీసు అధికారులు సూచించారు.
క్రైమ్ టీం కానిస్టేబుల్ రవీందర్ మోహన్ కరుణాకర్ జాకీర్ రాజు,సంతోష్ లు ఈ కేసును చేయించడంలో కీలకంగా వ్యవహరించాలని పోలీసు అధికారులు వారిని అభినందించారు.

## భూ పోరాటాల యోధుడు దాసరి నాగభూషణరావు



**హిమాయత్ నగర్,(ప్రజావినికిడి):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూమిలేని నిరుపేదలకు భూ పంపిణికై అనేక భూపోరాటాలు చేసిన భూ పోరాటాల యోధుడు దాసరి నాగభూషణరావు అని సీపీఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి. నరసింహ పేర్కొన్నారు. సీనియర్ సిపిఐ నాయకుడు,మాజీ రాజ్యసభ సభ్యుడు దాసరి నాగభూషణ రావు 18వ వర్ధంతి కార్యక్రమం సీపీఐ రాష్ట్ర కార్యాలయంలోని మగ్దూం భవనంలో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ.టి. నరసింహ తదితరులు దాసరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఈ.టి. నరసింహ మాట్లాడుతూ మార్క్సిజంపై ఆకర్షితులై విప్లవ రాజకీయాలకు, భూ పోరాటాలకు దాసరి నాగభూషణ రావు తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. అణుగారిన వర్గాల అభ్యున్నతికి, కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేసిన అయన ఆశయ సాధనకు కృషి చేస్తామని, నేటి యువత ఆయన బాటలో నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్.అంజయ్య నాయక్, ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్య మండలి సీనియర్ నాయకులూ కె. స్వామి,రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నం లక్ష్మి నారాయణ,సిపిఐ నేతలు చైతన్య యాదవ్,బోయ శ్రీరాములు,బోడ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**వాజేడు,(ప్రజావినికిడి):**జాతీయ ఉపాధి కూలీల గత కొన్ని రోజులగా గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీ లో చెరువు పూడిక తీత కట్టల మరమత్తులు జరుగుతున్నాయి, ఈ నేపథ్యం లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున స్థానిక సర్పంచ్ బోదేబోయిన భారత్ కుమార్ ఎనబై మంది ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందించి ఎండల తీవ్రతకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు

## గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి

**విశ్వహిందూ పరిషత్ క్షేత్ర సేవా ప్రముఖ్ బండారి రమేష్**




**షాద్ నగర్,(ప్రజావినికిడి):**పాడిపంటలకే కాదు సృష్టి సమతుల్యత కూడా గోవే ఆధారం అని గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని గో సండే కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండలం ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేసిన విశ్వహిందూ పరిషత్ అదేవిదంగా హిందు వాహిని నాయకులు.ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రాంత నాయకులు బండారి రమేష్ మాట్లాడుతూ భారతదేశంలో గోవుకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది ఒక మనిషి పొద్దున లేచినప్పటి నుండి తన రోజు ముగిసే వరకు గోవు ఆధారిత ఉత్పత్తులతో తన జీవనాన్ని కొనసాగించడం,అదే గోవు ఆధారంతో వ్యవసాయం,పాల పరిశ్రమలు అలాగే పౌష్టికాహార ఉత్పత్తులలో కీలక పాత్ర పోషిస్తున్న గోమాతను పూజించడం హిందూ ధర్మంలో భాగమని హిందూ పురాణాలలో కామదేనువుగా వివరించడం జరిగిందన్నారు.
గోమాత సకల దేవతలను తన శరీరంలో ఆశ్రయం కల్పించి గోవును పూజించిన ప్రతి ఒక్కరికి తన ఆశీస్సులు అందజేస్తుందని అటువంటి గోమాతను విదర్మీయులు చంపుతూ గోమాంసం భుజిస్తు హిందూ సంస్కృతి సంప్రదాయాలను హేళన చేస్తున్నారని,భారతదేశంలో పుట్టిన ప్రతి హిందూ పౌరుడు గోవును అమ్మగా భావించి గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించే వరకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చెట్ల వెంకటేష్, మార్వాడీ సంఘం నాయకులు గోపి కిషన్,శంకర్ లాల్ లాహుట్టి, మహావీర్,భారత్,రాజు చారి, విపుల్,మల్లేష్, సతీష్,ఉప్పల సంతోష్,బుల్లెట్ రాజు తదితరులు పాల్గొన్నారు

## "అమృతం బిర్యాని'పోలావ్,కర్రీస్ పాయింట్ ని ప్రారంభించిన చైతన్యపురి బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి

**చైతన్యపురి, (ప్రజావినికిడి)**
చైతన్యపురి డివిజన్ లోని భవాని నగర్ లో నంద మణికంఠ అదేవిదంగా వారి మిత్రులు కొత్తగా ఏర్పాటు చేసిన "అమృతం" బిర్యాని, పొలావ్, కర్రీస్ పాయింట్ ని ప్రారంభించిన చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి అలాగే ఎస్ ఐ గోవర్ధన్.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ యాదవ్,రామకృష్ణ,సాయి ప్రశాంత్, చింటు, సాయి,శ్రీధర్, గణేష్ అఖిల్,మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.



### రెండవసారి టిడిపిపొలిట్ బ్యూరో సభ్యునీగా

# ఎన్నికైన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులుకు ఘన సన్మానం..


**సన్మానించి అభినందనలు తెలిపిన సోదరులు దండు శరత్ బాబు,వాసు**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** షాద్ నగర్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ వన్ మ్యాన్ ఆర్మీ,మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు రెండవసారి కూడా టిడిపి పోలీట్ బ్యూరో సభ్యుడిగా ఎన్నికైన నేపథ్యంలో షాద్ నగర్ నివాసి మాజీ ఎంపీడీవో,లయన్ దండు శరత్ బాబు,సోదరుడు వాసవి క్లాత్ స్టోర్ యజమాని దండు వాసులు ఘనంగా సత్కరించారు.
ఆయనను ప్రత్యేకంగా కలుసుకొని అభినంధనలు తెలియజేశారు. నిస్వార్ధ నాయకుడిగా, నిత్యం ప్రజల్లో ఉండి సేవలు చేసే వ్యక్తిగా,ఆధ్యాత్మిక సేవలలో చరిత్ర కలిగిన ఫరూక్ నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు పలు ఆలయాలను అభివృద్ధి చేసిన ఆధ్యాత్మికవేత్తగా గుర్తింపు పొందిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులును గుర్తించిన తెలుగుదేశం పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండవసారి పోలీట్ బ్యూరో సభ్యుడిగా అవకాశం కల్పించడం షాద్ నగర్ కు గర్వకారణమని ఈ సందర్భంగా దండు శరత్ బాబు పేర్కొన్నారు. ఈ సత్కార కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు కిషన్,పలపట్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

**బిజెపి నేత నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి సహకారంతో అన్నప్రసాద వితరణ**





**షాద్‌నగర్,(ప్రజావినికిడి):** పట్టణ శివారులోని శ్రీ కాశీ జగద్గురు దేవాలయంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రామచంద్రరావు జన్మదినాన్ని పురస్కరించుకొని వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి సహకారం అందించారు.వేద పాఠశాలలోని విద్యార్థులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడిందిఈ సందర్భంగా వేదపండితులు వేద ఆశీర్వచనం అందిస్తూ,రామచంద్రరావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని, జాతీయవాదం మరింత బలపడేందుకు వారికి శక్తి ప్రసాదించాలని ఆకాంక్షించారు. అలాగే వారి నాయకత్వంలో బీజేపీ పార్టీ మరింత బలపడుతూ ముందుకు సాగాలని కోరుకున్నారు.
ఈ కార్యక్రమంలో శ్రీనివాసాచారి, మల్చాలం మురళి,చెట్ల వెంకటేష్,కౌన్సిలర్ ప్యాట అశోక్,రుషికేశ్,
శ్రీనివాస్ చారి,మనోహర్,కిరణ్ గౌడ్,రాజు చారి తదితరులు పాల్గొన్నారు.

# మరొక రెండు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్ నగర్,(ప్రజావినికిడి):** నియోజకవర్గంలో గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గ్రామాల వెంట పాదయాత్ర చేస్తూ గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకొని మారుమూల గ్రామాల మౌలిక అవసరాలను తెలుసుకొని అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని నెరవేర్చుతానని మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే మారు మూల గ్రామాల ప్రజల సమస్యలు తెలుసుకొని అన్ని గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు చేస్తూ అలాగే వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నందున వాటిపై హై లెవెల్ బ్రిడ్జిలను ప్రారంభించడం జరిగింది. అలాగే అతి తొందరలో రామచంద్రపురం నుండి రేగడి చిలకమర్రి వరకు డబుల్ రోడ్డు మంజూరు అవుతుందని అలాగే విద్యుత్తు సమస్యలు తీవ్రంగా ఉన్నందున ముట్పూర్ గ్రామంలో నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు కూడా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని



ఉపముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క గారిచే ప్రారంభోత్సవం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో బీటీ రోడ్లు ఏర్పాటు చేస్తామని మిగిలిన అన్ని హై లెవెల్ బ్రిడ్జిలను కూడా మంజూరు చేయిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచాయతీ కార్యదర్శులు అధికారులు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పెట్రోల్ డీజిల్ కు ఎలాంటి కొరత లేదు



**రంగారెడ్డి,(ప్రజావినికిడి):** జిల్లాలో పెట్రోల్ కు డీజిల్ కు ఎలాంటి కొరత లేదని ప్రజలకు నమ్మకం కలిగించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సేల్స్ ఆఫీసర్లకు సూచించారు. సోమవారం రంగారెడ్డి జిల్లాలో కొన్ని పెట్రోల్ బంకులలో పెట్రోల్ అలాగే డీజిల్ కొరత ఉన్నటువంటి పరిస్థితి పై జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి జిల్లా ఎనర్జీ ఎనర్జీ మానిటరింగ్ కమిటీ సభ్యులతో ఆయిల్ కంపెనీ సేల్స్ ఆఫీసర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతోపాటు పెట్రోల్ బంక్ డీలర్స్ తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ కంపెనీ సేల్స్ ఆఫీసర్లు పెట్రోల్ బంక్ డీలర్లను ఎక్కువ మొత్తంలో కొద్దిమంది వినియోగదారులకు అమ్మకాలు జరపకుండా చూడాలని అదేవిధంగా అందరు వినియోగదారులు సాధారణ పద్ధతిలోని రోజువారి కొనుగోలు జరపాలని ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేసి ప్రమాదాలకు కారణం కారాదని తెలుపుతూ,ఈ విషయాన్ని కంపెనీ ప్రతినిధులతో పాటు టెలి కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అధికారులు కూడా సాధారణ ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహిస్తున్న అధికారులు పరిస్థితి కొంత మెరుగుపడాలంటే కంపెనీలు సరఫరా పెంచడంతో పాటు పెట్రోల్ బంకుల్లో ఒక్క వినియోగదారునికి అధిక మొత్తంలో అమ్మకాలు జరపడం ఆపాలని అదేవిధంగా వినియోగదారులు కూడా అనవసరంగా కొనుగోలు చేసి కృత్రిమ కొరతకు కారణం కారాదని ఆయన తెలిపారు. ఆయిల్ కంపెనీ ప్రతినిధులుగా సేల్స్ ఆఫీసర్లు మాట్లాడుతూ, ప్రజలు అనవసర భయాందోళనలకు గురై ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేయడం వలన కృత్రిమ కొరత ఏర్పడిందని తెలిపారు. అదేవిధంగా పెట్రోల్ బంకులు యజమానులు సమీక్షలో భాగంగా మాట్లాడుతూ, ఆయిల్ కంపెనీలు కొంత సరఫరాను పెంచితే ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు.

# షాద్‌నగర్ నియోజకవర్గం ఎలుకగూడెం సర్పంచ్ బందయ్యపై జరిగిన హత్యాయత్నాన్నితీవ్రంగా ఖండించిన రాయికల్ శ్రీనివాస్

**షాద్ నగర్,(ప్రజావినికిడి):** నియోజకవర్గంలోని జిల్లేడు చౌదరి గూడెం మండలం ఎల్కగూడెం సర్పంచ్ బందయ్య పై జరిగిన దాడి విషయం పై చౌదరి గూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాయికల్ శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామ ప్రథమ పౌరుడిపై ఈ రకమైన దాడులు జరగడం అమానుషమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజుల్లో కూడా కుల మతాల వివక్షతో గ్రామ ప్రథమ పౌరుడిపై దాడి చేయడం అత్యంత దారుణమని రాయికల్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బందయ్యకు తాము పూర్తి అండగా ఉంటామని, ఆయనకు న్యాయం జరిగే వరకు సర్పంచుల సంఘం తరపున పోరాడుతామని స్పష్టం చేశారు. పోలీసులు ఈ ఘటనను సీరియస్‌గా తీసుకొని, నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి



కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు,రాజకీయ కక్షలతో ప్రజాప్రతినిధులపై దాడులు చేయడం గ్రామాల్లో అశాంతికి దారితీస్తుందని,
బాధితుడికి రక్షణ కల్పించి,దోషులకు గుణపాఠం చెప్పాలని రాయికల్ శ్రీనివాస్ అధికారులను కోరారు.



# చైతన్యపురి లో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చైతన్యపురి, (ప్రజావినికిడి):**బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, ఉద్యమకారులు ప్రభాత్ నగర్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, జెండావిష్కరణ చేసి విశ్వప్రేమ్ ఆధ్వర్యంలో జరిగిన హెల్త్ క్యాంపు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తోటమహేష్ యాదవ్,నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,శివ ప్రకాష్, నాగలక్ష్మి, విశ్వప్రేమ్, నర్సిరెడ్డి,కడియం మోహన్ రాజ్, సుధాకర్,అజయ్, రామకృష్ణ, చిన్న యాదవ్,రవి యాదవ్, జలంధర్,పులి కిరణ్,ప్రశాంత్, చింటు,అఖిల్,గణేష్,శ్రీధర్, నాగరాజు, మహేష్,వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి కలెక్టరేట్ లో ప్రజావాణి కి 65 ఫిర్యాదులు..

**రంగారెడ్డి,(ప్రజావినికిడి):** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (65) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.
అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.
రెవెన్యూ శాఖ21, ఇతర శాఖలు -44 , మొత్తం 65 దరఖస్తులు అందాయి.
అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ, జనాభా గణన-2027





కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యం లో జిల్లాలోని ప్రతి ఒక్కరు స్వీయ గణనలో పాల్గొని వారి యొక్క వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. స్వీయ గణన ఆన్ లైన్ పోర్టల్ (se.census.gov.in) వెబ్ సైట్ ను సందర్శించి సెల్ఫ్ డిక్లరేషన్ ఐడి పొందాలని,ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు జరిగే గణన లో గుర్తించబడిన ఉద్యోగులు సర్వే



నిమిత్తం ఇంటికి వచ్చినపుడు మీ ఐడి వివరాలు తెలియపరచాలని అన్నారు.
ఈ సందర్భంగా జిల్లా సెన్సస్ ఇంచార్జి అధికారి శిరీష పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి ( రెవెన్యూ), కిరణ్మయి (లోకల్ బాడీస్) జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లుసంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లింగోజిగూడా డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

### భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ




**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**సోమవారం రోజు భారత్ రాష్ట్ర సమితి (భారస) పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి లింగోజిగూడా డివిజన్ పరిధిలోని లిబర్టీ చౌరస్తా వద్ద తెరాస పార్టీ జెండా ఎగురవేశారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ స్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దూరదృష్టి,నాయకత్వం వల్ల తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని తెలిపారు.ప్రజల సంక్షేమం,రైతుల అభ్యున్నతి,అభివృద్ధి దిశగా భారస ప్రభుత్వం చేపట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని,ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి,తిలక్ రావు,రాజశేఖరరెడ్డి,ఆడాల రమేష్,దయానంద్,రాకేష్ ఠాగూర్,జగన్నాద్ రెడ్డి,నర్సింహా గుప్తా,భాస్కర్ గంగపుత్ర,ఇంద్రాజీ,ఆశిష్,నాగేశ్వర్రావు,శ్రీధర్,ప్రకాష్,శ్రీకాంత్,చిత్రం సాయి,షఫీ,వెంకట్ రెడ్డి,రాజేందర్,ప్రసాద్,యశ్వంత్,రుద్ర శ్రీను,అనిల్,వెంకటేష్ గౌడ్,దిలీప్,అనూష,విజయ్ గౌడ్,దేవి,లక్ష్మి స్థానిక నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఇంధన కొరత కృత్రిమం..

### దోపిడీ కోసమేనంటూ జగన్ ఫైర్


**ఏప్రిల్ 27,(ప్రజావినికిడి):**



రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది సహజంగా ఏర్పడిన సంక్షోభం కాదని, కూటమి నాయకులు, పెట్రోల్ బంకుల డీలర్లు కుమ్మక్కై సృష్టించిన కృత్రిమ కొరత అని సంచలన ఆరోపణలు చేశారు. సమస్య వచ్చినప్పుడు దాన్ని అనుకూలంగా మార్చుకుని దోచుకోవడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని, ఇప్పుడు పెట్రోల్, డీజిల్ విషయంలోనూ అదే జరుగుతోందని విమర్శించారు.ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే ఇంధన ధరలు పెరుగుతాయనే అంచనాలతో డీలర్లు ఉద్దేశపూర్వకంగా నిల్వలను బ్లాక్ చేస్తున్నారని జగన్ ఆరోపించారు. ఈ దోపిడీ పర్వంలో వారితో కూటమి నాయకులు జతకట్టి, లబ్ధి పొందేందుకు సిద్ధమయ్యారని అన్నారు. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, తెలంగాణలో ఎలాంటి కొరత లేనప్పుడు, ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే ఈ పరిస్థితి ఎందుకు తలెత్తిందని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వం చెబుతున్నట్లు సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేవని, ఇది పూర్తిగా మానవ సృష్ట సంక్షోభమని జగన్ స్పష్టం చేశారు.ఈ కృత్రిమ కొరత కారణంగా అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రబీ పంటల కోతల సమయం కావడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతోందని అన్నారు. పంట నూర్పిడి యంత్రాలకు రోజుకు 100 నుంచి 160 లీటర్ల డీజిల్ అవసరం కాగా, సరఫరా నిలిచిపోవడంతో యంత్రాలు పొలాల్లోనే ఆగిపోతున్నాయని తెలిపారు. దీనివల్ల రైతులు కోలుకోలేని నష్టాలను చవిచూస్తున్నారని వివరించారు. అలాగే, ఆక్వా రంగంలో ఏరియేటర్లు నడిపేందుకు డీజిల్ అందక రొయ్యలు, చేపల రైతులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.ఈ తీవ్రమైన సమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబు కనీసం ఒక సమగ్ర సమీక్ష కూడా నిర్వహించకుండా, కేవలం మీడియాకు లీకులిస్తూ కాలయాపన చేస్తున్నారని జగన్ దుయ్యబట్టారు. సరఫరా తగ్గుతుందనే భయంతో ప్రజలే ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారని కుంటిసాకులు చెప్పడం సిగ్గుచేటన్నారు. గతంలో విత్తనాలు, ఎరువులు, యూరియా నుంచి వంట గ్యాస్ వరకు ఇలాగే కృత్రిమ కొరత సృష్టించి చంద్రబాబు లబ్ధి పొందారని, ఇప్పుడు ఆ జాబితాలో పెట్రోల్, డీజిల్‌ను చేర్చారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి పరిస్థితిని చక్కదిద్దాలని, లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని, తగిన గుణపాఠం చెబుతారని జగన్ హెచ్చరించారు.

# బ్రిక్స్ కంపెనీలో కుప్పకూలిన క్రేన్

### ముగ్గురు కార్మికుల దుర్మరణం



**రంగారెడ్డ్,,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. శంకర్ పల్లి మండలం మహాలింగాపురం దగ్గర ఉన్న ఏసీసీ సిమెంట్ బ్రిక్స్ కంపెనీలో ప్రమాదవశాత్తూ క్రేన్ కుప్పకూలింది. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులు మృతి చెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో మొత్తం 10 మంది కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది. గాయపడ్డ కార్మికులను తోటి సిబ్బంది వెంటనే ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ప్రమాద తీవ్రతను భట్టి మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కార్మికులు అందరూ ఇతర రాష్ట్రాలకు చెందిన వారిగా సమాచారం. సోమవారం మధ్యాహ్నం సుమారు రెండున్నర గంటల సమయంలో ఒక్కసారిగా వీసిన తీవ్ర గాలులకు క్రేన్ కూలిపోయిందని కార్మికులు తెలిపారు.


# ఆంధ్రా యూనివర్సిటీకి రూ.500 కోట్ల నిధులను ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**ప్రపంచ టాప్ 100, దేశంలో టాప్ 5 యూనివర్సిటీలలో ఏయూ ఒకటిగా నిలవాలని ఆకాంక్ష**

**విశాఖలో గూగుల్ డేటా సెంటర్‌కు రేపు శంకుస్థాపన చేయనున్నట్టు వెల్లడి**

**పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ సహకారంతో స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 నిర్మిస్తామని ప్రకటన**

**విద్యార్థులు ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని పిలుపు**



**విశాఖ ఏప్రిల్ 27(ప్రజావినికిడి):**
ఆంధ్రా యూనివర్సిటీని ప్రపంచంలోని టాప్ 100, దేశంలోని టాప్ 5 విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా నిలపాలన్నదే తన లక్ష్యమని, ఇందుకు తొలి విడతగా రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.500 కోట్ల నిధులను మంజూరు చేస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ 100 సంవత్సరాల ఉత్సవాల ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అభివృద్ధికి తన దార్శనికతను, ప్రభుత్వ ప్రణాళికలను ఆవిష్కరించారు.

**విశాఖ అభివృద్ధి అన్‌స్టాపబుల్**

విశాఖ నగరం రేపటి నుంచి గ్లోబల్ సిటీగా మారబోతోందని, దీని అభివృద్ధి ఇక అన్‌స్టాపబుల్ అని చంద్రబాబు అన్నారు. నగరానికి రానున్న అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్‌కు మంగళవారం శంకుస్థాపన చేయనున్నట్టు వెల్లడించారు. యూనివర్సిటీలో ఇప్పటికే రూ.64 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించినట్టు తెలిపారు. విద్యాలయాలు కేవలం డిగ్రీలు, పట్టాలు ఇచ్చే కేంద్రాలుగా కాకుండా, నూతన ఆవిష్కరణలకు వేదికగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. సచిన్ టెండూల్కర్ చెప్పినట్టుగా, విశాఖ సముద్ర తీరంలోని ప్రశాంత వాతావరణం ఎంతో శక్తిని ఇస్తుందని అన్నారు.

**యువతకు స్ఫూర్తిదాయక సందేశం**

"చాలామంది నా వయసు 76 అంటారు, కానీ నేనెప్పుడూ అలా అనుకోను. నా ఆలోచనలు 26 ఏళ్ల వ్యక్తిలా ఉంటాయి" అంటూ యువతను ఉత్తేజపరిచారు. గతంలో తాను ఐటీని తీసుకొస్తే, ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీల గురించి మాట్లాడుతున్నామని, భవిష్యత్ సాంకేతికతపై దృష్టి సారించాలని సూచించారు. "నాలెడ్జ్, ఇన్నోవేషన్, టెక్నాలజీపై దృష్టి పెడితే సాధారణ వ్యక్తులు కూడా అసాధారణ విజయాలు సాధించవచ్చు. మీరు ఉద్యోగాలు చేయడం కాదు, వందల మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. అందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది," అని భరోసా ఇచ్చారు.

**ఏయూ ఘన చరిత్ర.. పూర్వ విద్యార్థులకు పిలుపు**

ఆంధ్రా యూనివర్సిటీకి వందేళ్ల ఘన చరిత్ర ఉందని, దీనికి తొలి వీసీ కట్టమంచి రామలింగారెడ్డి బలమైన పునాదులు వేయగా, రెండో వీసీ సర్వేపల్లి రాధాకృష్ణన్



రాష్ట్రపతిగా ఎదిగారని గుర్తుచేశారు. ఈ వర్సిటీ రచయితలకు, కళాకారులకు 'కళాప్రపూర్ణ' బిరుదులిచ్చి గౌరవించిందని, ప్రస్తుతం 58 దేశాల విద్యార్థులు ఇక్కడ చదువుకోవడం గర్వకారణమని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.500 కోట్లకు అదనంగా, పూర్వ విద్యార్థులు, దాతలు మరో రూ.500 కోట్లు సమీకరించాలని పిలుపునిచ్చారు. ఇక్కడే చదివిన జీఎంఆర్, మోహన్ రెడ్డి, లారస్ సత్యానారాయణతో పాటు మరికొందరు వ్యాపారులు ఉన్నారు. వారి సాయంతో పాటు, ఒక్కో విద్యార్థి ఒక్కో రూపాయి సాయం అందించినా రూ.500 కోట్ల కార్పస్ ఫండ్ వస్తుంది.

**స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 నిర్మాణమే లక్ష్యం**

తాను, తన మిత్రుడు పవన్ కల్యాణ్ కలిసి ప్రధాని నరేంద్ర మోదీ పూర్తి సహకారంతో ఈ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయడానికి కట్టుబడి ఉన్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రధాని సంకల్పం 'వికసిత భారత్ 2047' అయితే, తమ సంకల్పం 'స్వర్ణాంధ్రప్రదేశ్ 2047' అని పునరుద్ఘాటించారు. ఆ సంకల్ప సాధన కోసం జైత్రయాత్రను ఈ ఆంధ్రా యూనివర్సిటీ నుంచే ప్రారంభిస్తున్నామని ఆయన ఉద్ఘాటించారు. పిల్లలకు ఇచ్చే అసలైన ఆస్తి చదువేనని, దానిని అందించడంలో ప్రభుత్వం వెనకడుగు వేయదని హామీ ఇచ్చారు.




# రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన

**తీవ్ర సంక్షోభంలో రాష్ట్ర వ్యవసాయ రంగం**

**రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు అధ్వాన్నం**

**పంట కొనుగోళ్ల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి**

**ప్రజా సమస్యలపై ఇక నుంచి ఉధృతంగా పోరాటం**

**మీడియా సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్,,(ప్రజావినికిడి):**
రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన కొనసాగిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వీటిపై రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చించామని తెలిపారు. ప్రతి ప్రజా సమస్యను ఐడెంటిఫై చేస్తామని పేర్కొన్నారు. త్వరలోనే కేసీఆర్ అధ్యక్షతన మరో సమావేశం ఉంటుందని వెల్లడించారు. ప్రజా సమస్యలపై ఇక నుంచి ఉధృతంగా పోరాడాలని నిర్ణయించుకున్నామని చెప్పారు.కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగిన రాష్ట్ర కార్యకవర్గ సమావేశంలో కీలక తీర్మానాలు చేశామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అన్నివర్గాలకు ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానం చేశామని పేర్కొన్నారు. అరాచక కాంగ్రెస్ పాలనకు సంబంధించి భేటీలో నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. తెలంగాణలో సబ్బండ వర్గాలు, సకల జనులకు ధన్యవాదాలు చెబుతూ తీర్మానం చేశామని అన్నారు. సమావేశం సందర్భంగా కీలక విషయాలను చర్చించామని తెలిపారు. కేసీఆర్ పార్టీ ఏర్పాటుకు దారి తీసిన పరిస్థితులు వివరించారని పేర్కొన్నారు. రైతుబంధు తీసుకొచ్చి రైతులను ఆదుకోవడాన్ని ఐరాస ప్రశంసించిందని చెప్పారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందని అన్నారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు సరిగ్గా జరగడం లేదని తెలిపారు. ఏ ఆంక్షలు లేకుండా మక్క, జొన్న పంటలను కొనుగోలు



చేయాలని డిమాండ్ చేశారు. పంట కొనుగోళ్లు సరైన రీతిలో చేపట్టకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. పంట కొనుగోళ్లు త్వరగా చేసేలా ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడంపై సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్థాన్ విభజనతో పోలుస్తూ పార్లమెంటులో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించామని కేటీఆర్ తెలిపారు. పార్లమెంటులో బీఆర్ఎస్ లేని లోటు స్పష్టంగా కనిపించిందని అన్నారు. తేజస్వి మాట్లాడిన సమయంలో సభలో ఒక్క బీఆర్ఎస్ ఎంపీ ఉన్నా అతనితో క్షమాపణలు చెప్పించి ఉండేవాళ్లమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీల నిష్క్రియాపరత్వంపై సమావేశంలో నిరనస వ్యక్తమైందని చెప్పారు. బీజేపీ ఉద్దేశపూర్వకంగానే మహిళా బిల్లుకు అడ్డుపుల్ల వేసిందని కేటీఆర్ విమర్శించారు. మహిళా బిల్లుకు మద్దతుగా ఆనాడే బీఆర్ఎస్ తీర్మానాలు చేసి పంపిందని చెప్పారు. మహిళా రిజర్వేషన్లపై కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేశామని తెలిపారు. సర్ పై కూడా కూలంకషంగా సమావేశంలో చర్చించామని కేటీఆర్ తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో 95 లక్షలు, బిహార్‌లో 65 లక్షల ఓట్లు తొలగించారని పేర్కొన్నారు. త్వరలోనే తెలంగాణలో కూడా సర్ మొదలు కాబోతుందని వెల్లడించారు. సర్ విషయంలో కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని కేసీఆర్ దిశానిర్దేశర చేశారని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో దొంగ ఓట్లు సృష్టించి గెలిచారని తెలిపారు. సర్ విషయంలో పార్టీ శ్రేణులు క్రియాశీలకంగా ఉండాలని కేసీఆర్ సూచించారని చెప్పారు. బూత్ లెవల్ టు స్టేట్ లెవల్ క్రియాశీలకంగా పనిచేయాలని తీర్మానం చేశామని తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదు, పార్టీ కమిటీలపైనా సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర కమిటీ మినహా మిగతా అన్ని కమిటీలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. కొత్త కమిటీలను తొందరలోనే చేస్తామని చెప్పారు. స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో మెంబర్‌షిప్ కార్యక్రమం చేపడతామని అన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండు పద్ధతుల్లో సభ్యత్వ నమోదు చేస్తామని చెప్పారు. రాశి కంటే.. వాసి ముఖ్యమని కేటీఆర్ అన్నారు. క్వాలిటేటివ్‌గా మెంబర్‌షిప్ చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. బీఆర్ఎస్ నాయకత్వం తెలంగాణకు రక్షణ కవచంలా నిలబడాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ముఖ్య కార్యకర్తలకు, నాయకులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. దీనికి సంబంధించి త్వరలోనే షెడ్యూల్ వెల్లడిస్తామని అన్నారు.కవిత 'టీఆర్ఎస్' పేరుతో పెట్టిన కొత్త పార్టీపై కేటీఆర్ స్పందించారు. చాలా పార్టీలు వస్తుంటాయి.. పోతుంటాయని ఎద్దేవా చేశారు. 25 ఏళ్లు పూర్తి చేసుకున్న పార్టీలు చాలా తక్కువ అని పేర్కొన్నారు. కొత్త పార్టీని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. కేసీఆర్ గురించి చాలా మంది మాట్లాడుతున్నారని.. వాటిని కూడా పట్టించుకోనక్కర్లేదని చెప్పారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఫ్రీగా పెట్రోల్ పంపిణీ!

## నో స్టాక్ బోర్డుల వేళ.. పెద్ద మనసు చాటుకున్న తిరుపతి బంక్ యజమాని..

**ఏప్రిల్ 27(ప్రజావినికిడి):**
ఏపీలో గత కొన్ని రోజులుగా పెట్రోల్, డీజిల్ కొరత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. రాష్ట్రంలోని చాలా పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తుండగా, స్టాక్ ఉన్న కొన్ని చోట్ల వాహనదారులు కిలోమీటర్ల కొద్దీ బారులు తీరుతున్నారు. ప్రభుత్వం ఈ సమస్యను చక్కదిద్దేందుకు ప్రయత్నాలు చేస్తుండగా, తిరుపతికి చెందిన ఓ పెట్రోల్ బంక్ యజమాని తన పెద్ద మనసు చాటుకుని అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.



తిరుపతి రూరల్ మండలం, తనపల్లి వద్ద ఐఓసీఎల్ పెట్రోల్ బంక్ యజమాని రొమ్మల రాజేష్ రెడ్డి, ప్రజల కష్టాలు చూసి చలించిపోయారు. తన బంకుకు వచ్చిన వాహనదారులకు ఉచితంగా లీటర్ పెట్రోల్ పంపిణీ చేస్తున్నారు. దాదాపు 5 వేల మందికి పెట్రోల్ ఉచితంగా అందించామని.. తన వద్ద స్టాక్ ఉన్నంత వరకు ఈ సేవ కొనసాగిస్తానని ఆయన తెలిపారు. అంతేగాక ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని క్యూలో నిలబడిన వారికి ఉచితంగా వాటర్ బాటిళ్లు కూడా అందిస్తూ మానవత్వం చాటుకుంటున్నారు.
ఈ సందర్భంగా రాజేష్ రెడ్డి మాట్లాడుతూ... "గత మూడు రోజులుగా రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్ కొరతను, ప్రజల ఆందోళనను చూస్తున్నాను. ముఖ్యంగా తిరుమలకు వచ్చే భక్తులు, స్థానికులు పడుతున్న ఇబ్బందులు నన్ను కదిలించాయి. వారికి భరోసా ఇచ్చేందుకే నా వంతుగా ఈ చిన్న సాయం చేస్తున్నాను. ఎండలో వారి బాధను చూడలేకపోయాను" అని వివరించారు.
రాష్ట్రంలో ఇంధన కొరతను నివారించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, ఆయిల్ కంపెనీలతో చర్చిస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ సంక్షోభం ఇలాగే కొనసాగితే, తన బంకుకు మళ్లీ స్టాక్ వచ్చిన వెంటనే మరికొన్ని రోజులు ఉచితంగా పెట్రోల్ పంపిణీ చేస్తానని రాజేష్ రెడ్డి ప్రకటించారు. రొమ్మల రాజేష్ రెడ్డి గతంలో తన ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని స్థానికులు చెబుతున్నారు. అసలే పెట్రోల్ దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో ఉచితంగా ఇంధనం అందించడం గొప్ప విషయమని వాహనదారులు ఆయనను ప్రశంసిస్తున్నారు.

# ఏపీ-ఒడిశా సరిహద్దులో మళ్లీ ఉద్రిక్తత..

## ఒడిశా అధికారులపై మంత్రి సంధ్యారాణి ఫైర్


**ఏప్రిల్ 27(ప్రజావినికిడి):**
ఆంధ్రప్రదేశ్-ఒడిశా రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా నలుగుతున్న కొఠియా గ్రామాల వివాదం మరోసారి భగ్గుమంది. జనగణన సేకరణ కోసం వచ్చిన ఒడిశా అధికారుల చర్యలతో సరిహద్దులో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనలో ఇద్దరు స్థానిక గిరిజనులను ఒడిశా పోలీసులు అరెస్ట్ చేయడంతో వివాదం మరింత ముదిరింది.




వివరాల్లోకి వెళితే... పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలం గంజాయిభద్ర పంచాయతీ పరిధిలోని ఎగువశెంబి గ్రామంలో ఒడిశా అధికారులు శనివారం జనగణన చేపట్టేందుకు ప్రయత్నించారు. అయితే, అక్కడి గిరిజనులు తాము ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారమని, ఒడిశా అధికారులకు ఎలాంటి వివరాలు ఇవ్వబోమని స్పష్టం చేశారు. తమ వివరాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే నమోదు చేసుకుంటుందని స్పష్టం చేశారు.
ఈ క్రమంలో ఒడిశా అధికారుల చర్యలను వ్యతిరేకించిన తాడంగి చిరంజీవి, తాడంగి పిలుకులు అనే ఇద్దరు స్థానికులపై అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఒడిశా పోలీసులు వారిద్దరినీ అదుపులోకి తీసుకుని తమ రాష్ట్రానికి తరలించారు. ఈ విషయం తెలియగానే ఏపీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తీవ్రస్థాయిలో స్పందించారు.
ఒడిశా అధికారుల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సరిహద్దులోని 21 గ్రామాల్లో ఒడిశా పోలీసులు తరచూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో ప్రతి పౌరుడికి నచ్చిన చోట జీవించే హక్కు ఉందని, అమాయక గిరిజనులను బెదిరించి, అరెస్టులు చేయడం సరికాదని అన్నారు. న్యాయస్థానం ఆదేశాలను సైతం లెక్కచేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం దారుణమని విమర్శించారు. ఏపీ భూభాగంలోకి వచ్చి ఒడిశా అధికారులు పెత్తనం చేయడం, దౌర్జన్యానికి పాల్పడటం ఏంటని ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన ఇద్దరినీ తక్షణమే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.
సరిహద్దు గ్రామాల ప్రజలు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ మొత్తం వ్యవహారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తాజా ఘటనతో కొఠియా వివాదం మరోసారి తెరపైకి రాగా, ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

## మరోసారి ఇరాన్ దూకుడు.. భారతీయులున్న ట్యాంకర్‌పై కాల్పులు

**ఏప్రిల్ 27(ప్రజావినికిడి):**
పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఒమన్‌లోని షినాస్ ఓడరేవు సమీపంలో భారతీయ నావికులున్న ఒక రసాయన ట్యాంకర్‌పై ఇరాన్ కోస్ట్ గార్డ్ కాల్పులు జరిపినట్లు భారత ఓడరేవులు, షిప్పింగ్ మంత్రిత్వ శాఖ సోమవారం వెల్లడించింది. టోగో దేశ జెండాతో ప్రయాణిస్తున్న 'ఎంటీ సైరన్' అనే ఈ ట్యాంకర్‌లోకి కొందరు వ్యక్తులు ప్రవేశించినట్లు తెలిపింది.



ఏప్రిల్ 25న ఈ ఘటన జరిగిందని, ఆ సమయంలో ఆ నౌక సమీపంలో ఇతర నౌకలు కూడా ఉన్నాయని షిప్పింగ్ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ మందీప్ సింగ్ రణధావా తెలిపారు. పశ్చిమాసియాలో తాజా పరిణామాలపై జరిగిన అంతర్-మంత్రిత్వ శాఖల సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. ఇరాన్ కోస్ట్ గార్డ్ హెచ్చరికగా ఈ కాల్పులు జరిపినట్లు ఆయన పేర్కొన్నారు.
ఈ ప్రాంతంలో భారత నావికుల భద్రత, నౌకల కార్యకలాపాల కొనసాగింపు కోసం విదేశాంగ శాఖ, భారత రాయబార కార్యాలయాలతో కలిసి నిరంతరం సమన్వయం చేసుకుంటున్నామని రణధావా వివరించారు. డీజీ షిప్పింగ్ కంట్రోల్ రూమ్ ఇప్పటివరకు 7,780 కాల్స్, 16,650 ఈమెయిళ్లను స్వీకరించిందని, 2,770 భారత నౌకలతో సంప్రదింపులు జరుపుతోందని తెలిపారు. "ప్రస్తుతానికి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాం" అని ఆయన స్పష్టం చేశారు.
ఇటీవలి కాలంలో ఇరాన్ నుంచి ఇటువంటి దాడులు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఏప్రిల్ 22న భారత్‌లోని ముంద్రా పోర్టుకు వస్తున్న ఒక నౌకపై, అలాగే ఏప్రిల్ 18న హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న రెండు భారత నౌకలను ఇరాన్ లక్ష్యంగా చేసుకుంది. ఈ ఘటనలపై భారత్ అప్పట్లోనే ఇరాన్‌కు తీవ్ర నిరసన తెలిపింది. అయితే, అనుమతి లేకుండా తమ జలాల్లోకి ప్రవేశించడం వల్లే దాడి చేశామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ నేవీ (ఐఆర్జీసీ-ఎన్) ప్రకటించింది.

## దేశంలోనే తొలి టెలి-రోబోటిక్ సర్జరీ చేసిన నారాయణ-జీఎస్ఎల్ ఆసుపత్రులు..

**చంద్రబాబు అభినందన**

**టెక్నాలజీతో నాణ్యమైన వైద్యసేవలు**

**వందల కిలో మీటర్ల దూరం నుంచి అందుబాటులోకి స్పెషలిస్టుల సేవలు**

**ఏప్రిల్ 27 (గుడివాడ మెయిల్):**
ఈ సాంకేతికత భవిష్యత్తులో వైద్య సేవల రూపురేఖలను పూర్తిగా మార్చేస్తుందన్న చంద్రబాబు టెక్నాలజీని సమర్థంగా వినియోగిస్తే వైద్య సేవలను ప్రజలకు మరింత సులభతరం చేయవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈరోజు క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబును నారాయణ మెడికల్ కాలేజీ-ఆసుపత్రులు, జీఎస్ఎల్ మెడికల్ కాలేజీ-ఆసుపత్రుల యజమాన్యాలకు చెందిన ప్రతినిధులు కలిశారు. ఇటీవల తమ రెండు ఆసుపత్రులు కలిసి టెలి-రోబోటిక్ సర్జరీ



నిర్వహించినట్టు సీఎం చంద్రబాబు దృష్టికి తెచ్చారు. టెలి-రోబోటిక్ సర్జరీ జరిగిన తీరును ఆయా మెడికల్ సంస్థల యాజమాన్యాలకు చెందిన ప్రతినిధులు సింధూర, గన్ని భాస్కరరావు సీఎంకు వివరించారు. నెల్లూరులోని నారాయణ హాస్పిటల్‌లో ఉన్న రోగికి రాజమండ్రి జీఎస్ఎల్ ఆసుపత్రి వైద్యులు రోబో ద్వారా సర్జరీ చేశానని... అలాగే జీఎస్ఎల్‌లో ఉన్న రోగికి నారాయణ ఆసుపత్రి వైద్యులు దూరం నుంచే శస్త్రచికిత్స నిర్వహించారని తెలిపారు. దేశంలోనే తొలిసారి ఈ తరహా సర్జరీ నిర్వహించినట్టు వెల్లడించారు.
ఈ సందర్భంగా రెండు ఆసుపత్రుల యజమాన్యాలను చంద్రబాబు అభినందించారు. టెక్నాలజీని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటే దూరంగా ఉన్నా సరే నాణ్యమైన వైద్య సేవలు అందించవచ్చని ఈ సంస్థలు నిరూపించాయని సీఎం అన్నారు. రెండు రోజుల వ్యవధిలో నాలుగు సర్జరీలను విజయవంతంగా పూర్తి చేయడం విశేషమన్నారు. వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న రోగులకు కూడా ఆయా రంగాల్లో నైపుణ్యం సాధించిన డాక్టర్లు ఎక్కడి నుంచైనా సర్జరీ చేయగలిగే ఈ సాంకేతికత భవిష్యత్తులో వైద్య సేవల రూపురేఖలను పూర్తిగా మార్చేస్తుందని సీఎం పేర్కొన్నారు.

## తాడిపత్రిలో హిజ్రా దారుణ హత్య.. ముగ్గురి అరెస్ట్!

**తాడిపత్రి ఏప్రిల్ 27(ప్రజావినికిడి):**
అనంతపురం జిల్లా తాడిపత్రిలో మల్లిక అనే హిజ్రా అనుమానాస్పద మృతి ఘటన తీవ్ర కలకలం రేపింది. మల్లిక రైలు పట్టాలపై శవంగా కనిపించడంతో ఇది ముమ్మాటికీ హత్యేనని, ప్రత్యర్థి వర్గం వారే ఈ దారుణానికి పాల్పడ్డారని తోటి హిజ్రాలు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు.



పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తాడిపత్రికి చెందిన మల్లిక నిన్న సాయంత్రం నుంచి కనిపించకుండా పోయింది. ప్రత్యర్థి వర్గానికి చెందిన కొందరు ఆమెను ఆటోలో బలవంతంగా ఎక్కించుకుని తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఈ కిడ్నాప్ దృశ్యాలు స్థానిక సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఈ వీడియో ఫుటేజీ ఆధారంగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. నిన్న రాత్రి చల్లవారిపల్లి రైల్వే గేట్ సమీపంలో పట్టాలపై మృతదేహం ఉన్నట్లు సమాచారం అందడంతో, పోలీసులు అక్కడికి చేరుకుని దాన్ని మల్లిక మృతదేహంగా గుర్తించారు.
మల్లిక మరణ వార్త తెలియగానే తోటి హిజ్రాలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ప్రత్యర్థి గ్రూపు వారే పథకం ప్రకారం మల్లికను కిడ్నాప్ చేసి హత్య చేశారని వారు ఆరోపించారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన పోలీసులు.. శిరీష, సంగీత, రాధ అనే ముగ్గురు హిజ్రాలను అనుమానితులుగా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. హిజ్రా వర్గాల మధ్య ఉన్న గ్రూపు తగాదాలే ఈ హత్యకు కారణమా? లేక మరో కోణం ఉందా? అనే దిశగా దర్యాప్తు చేస్తున్నారు.

## శేషాచలం అడవుల్లో భారీ అగ్నిప్రమాదం.. అదుపులోకి తెచ్చిన అధికారులు



**తిరుపతి ఏప్రిల్ 27(ప్రజావినికిడి):**
పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతి సమీపంలోని శేషాచలం అటవీ ప్రాంతంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. జీవకోన అటవీ రేంజ్‌లోని మొండోడికోన ప్రాంతంలో మంటలు చెలరేగాయి. అవి ఉధృతంగా మారి, నగరం నుంచి కూడా దట్టమైన పొగ, అగ్నికీలలు కనిపించడంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది.సమాచారం అందుకున్న వెంటనే అటవీ శాఖ, టీటీడీ, అగ్నిమాపక శాఖలకు చెందిన సుమారు 50 మంది సిబ్బంది రంగంలోకి దిగారు. ఫైర్ లైన్లు ఏర్పాటు చేసి, ఫైర్ బీటర్లతో మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించారు. ఈ ప్రమాదంలో సుమారు 2 కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతం కాలిపోయిందని, విలువైన వృక్షసంపద, వనమూలికలు అగ్నికి ఆహుతయ్యాయని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. మంటల ధాటికి వన్యప్రాణులు భయంతో పరుగులు తీశాయి.ప్రమాదానికి కచ్చితమైన కారణాలపై జిల్లా అటవీ అధికారి వి.సాయిబాబా ఆధ్వర్యంలో విచారణ జరుగుతోంది. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఎండిపోయిన గడ్డి అంటుకుందా?, లేక ఎవరైనా ఆకతాయిలు నిప్పు పెట్టారా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. పరిస్థితి అదుపులోకి వచ్చిందని డీఎఫ్‌వో తెలిపారు. ఎర్రచందనం గిడ్డంగులు సమీపంలో ఉండటంతో ఆ ప్రాంతానికి మంటలు వ్యాపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని స్పష్టం చేశారు.

## విజయ్ ఎన్నికల అఫిడవిట్‌పై విచారణకు నో..

### పిటిషన్‌ను కొట్టివేసిన మద్రాస్ హైకోర్టు



**ఏప్రిల్ 27(ప్రజావినికిడి):**
నటుడు, 'తమిళగ వెట్రి కళగం' పార్టీ చీఫ్ విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో ఊరట లభించింది. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం ఆయన దాఖలు చేసిన నామినేషన్ అఫిడవిట్‌లోని ఆర్థిక వివరాలపై విచారణ జరపాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.
వివరాల్లోకి వెళితే... చెన్నైకి చెందిన ఎంపీ వెంకటేశ్ అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. పెరంబూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న విజయ్ తన ఫారం 26 అఫిడవిట్‌లో ఆర్థిక వివరాలను తప్పుగా చూపారని, కొన్ని కీలక విషయాలను దాచిపెట్టారని పిటిషనర్ ఆరోపించారు. ముఖ్యంగా కుటుంబ సభ్యులకు, అనుబంధ సంస్థలకు కోట్ల రూపాయల విలువైన రుణాలు ఇచ్చినట్లు చూపిన విజయ్, అదే సమయంలో తనకు ఎలాంటి అప్పులు లేవని ప్రకటించడంపై పిటిషనర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. తన భార్యకు రూ.12 కోట్లకు పైగా రుణం ఇచ్చినట్లు పేర్కొనడం వంటి లావాదేవీలు అనుమానాస్పదంగా ఉన్నాయని తెలిపారు.
ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951 సెక్షన్ 33ఎ ప్రకారం అభ్యర్థులు పూర్తి, పారదర్శకమైన సమాచారం ఇవ్వాలని, కానీ విజయ్ సమర్పించిన వివరాలు ఓటరుకు సమాచారం తెలుసుకునే హక్కును కాలరాసేలా ఉన్నాయని పిటిషనర్ వాదించారు. ఈ వ్యవహారంపై ఆదాయపు పన్ను శాఖ, కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఎన్నికల సంఘంతో ప్రాథమిక విచారణ జరిపించాలని కోరారు.అయితే, ఈ పిటిషన్‌ను విచారించిన ప్రధాన న్యాయమూర్తి సంజయ్ వి. గంగాపూర్వాలా ధర్మాధికారి, జస్టిస్ అరుళ్ మురుగన్‌తో కూడిన ధర్మాసనం, పిటిషన్‌ను విచారణకు స్వీకరించకుండానే కొట్టివేసింది. ఎలాంటి విచారణకు ఆదేశించకుండానే పిటిషన్‌ను తిరస్కరించింది.కాగా, విజయ్ ఎన్నికల అఫిడవిట్‌లోని అవకతవకలపై దాఖలైన మరో పిటిషన్ ఇప్పటికే హైకోర్టులో విచారణలో ఉంది. ఆ కేసులో రూ.100 కోట్లకు పైగా వివరాలు వెల్లడించలేదని ఆరోపణలు రావడంతో కోర్టు ఈ నెల 20న కేంద్ర ఎన్నికల సంఘం, ఆదాయపు పన్ను శాఖకు నోటీసులు జారీ చేయడం గమనార్హం. విజయ్ 2024లో 'తమిళగ వెట్రి కళగం' పార్టీని స్థాపించి, 2026 ఎన్నికల్లో పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గాల నుంచి పోటీ చేసిన విషయం తెలిసిందే.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ధోనీ రికార్డును అధిగమించిన రింకూ సింగ్





ఐపీఎల్ 2026 సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ స్టార్ ఫినిషర్ రింకూ సింగ్ తన బ్యాట్‌తో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఆదివారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన పోరులో రింకూ సింగ్ అసాధారణ ఇన్నింగ్స్ ఆడి ఏకంగా మహేంద్ర సింగ్ ధోనీ పేరిట ఉన్న 15 ఏళ్ల నాటి రికార్డును బద్ధలు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో కేవలం 51 బంతుల్లోనే 7 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 83 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. కష్టాల్లో ఉన్న జట్టును సునీల్ నరైన్ తో కలిసి ఆదుకున్న రింకూ, కోల్‌కతా స్కోరును 150 మార్కు దాటించడంలో కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్ చరిత్రలో ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా రింకూ సింగ్ ఇప్పుడు అగ్రస్థానానికి చేరుకున్నాడు. గతంలో ఈ రికార్డు ఎంఎస్ ధోనీ పేరిట ఉండేది. 2011లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో ధోనీ ఆరో స్థానంలో వచ్చి 40 బంతుల్లో 70 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. సరిగ్గా 15 ఏళ్ల తర్వాత రింకూ సింగ్ 83 పరుగులతో ఆ రికార్డును తుడిచిపెట్టేశాడు. రింకూ నిలకడైన ఆటతీరు, ప్రెజర్ లో కూడా సిక్సర్లు బాదగలిగే సామర్థ్యం కేకేఆర్ జట్టుకు పెద్ద ప్లస్ పాయింట్ గా మారింది. ఒకవైపు రింకూ సింగ్ రికార్డుతో క్రికెట్ ఫ్యాన్స్ ఖుషీ అవుతుంటే, మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులకు కోలుకోలేని వార్త అందింది. ఎంఎస్ ధోనీ ఐపీఎల్ 2026 సీజన్ లో ఆడే విషయంలో ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. వార్మప్ మ్యాచ్ సమయంలో ధోనీకి కాలి కండరాల గాయం తిరగబెట్టడంతో అతను మైదానంలోకి అడుగుపెట్టడం మరింత ఆలస్యం కానుంది. ఈ విషయాన్ని చెన్నై హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ అధికారికంగా ధృవీకరించాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు సీఎస్కే ఆడిన ఎనిమిది మ్యాచ్‌లకు ధోనీ దూరంగా ఉన్నాడు. ధోనీ ఆడటానికి చాలా ఆసక్తిగా ఉన్నాడని, కానీ కాలి గాయం చాలా ఇబ్బంది పెడుతోందని ఫ్లెమింగ్ తెలిపాడు. ఒకవేళ కోలుకోకముందే అతను మైదానంలోకి దిగి మళ్ళీ గాయం పెద్దదైతే ఇక ఈ సీజన్ కే దూరం కావాల్సి వస్తుందని, అందుకే తాము చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని పేర్కొన్నాడు. ఒక వార్మప్ గేమ్ లో ప్రాక్టీస్ చేస్తుండగా మళ్ళీ నొప్పి మొదలైందని, ప్రస్తుతం అతను టీమ్ ఫిజియోలతో కలిసి వర్క్ చేస్తున్నాడని తెలిపాడు. అంతా సవ్యంగా జరిగితేనే అతను తుది జట్టులోకి వస్తాడని, ప్రస్తుతానికి మాత్రం అతని రాకపై క్లారిటీ లేదని ఫ్లెమింగ్ మీడియా సమావేశంలో వివరించాడు. ముంబై ఇండియన్స్‌తో జరిగే తదుపరి మ్యాచ్‌కు ముందు చెన్నై జట్టుకు ఐదు రోజుల విరామం లభించింది. ఈ సమయంలో ధోనీ కోలుకుంటాడని అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రాక్టీస్ సెషన్లలో ధోనీ వికెట్ కీపింగ్ డ్రిల్స్ చేస్తూ కనిపించడం చూసి, అతను త్వరలోనే వస్తాడని అందరూ అనుకున్నారు. కానీ ఫ్లెమింగ్ ఇచ్చిన తాజా అప్‌డేట్ ప్రకారం ధోనీ రీఎంట్రీ ఇప్పుడప్పుడే ఉండేలా కనిపించడం లేదు. రింకూ రికార్డుతో కేకేఆర్ పండగ చేసుకుంటుంటే, ధోనీ లేని లోటుతో సీఎస్కే శిబిరం ఆలోచనలో పడింది.



# సూర్యవంశీ ఆటపై పాకిస్తాన్ క్రికెటర్ల విస్మయం!

ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ తన అసాధారణ ప్రతిభతో దుమ్మురేపుతున్నాడు. 15ఏళ్ల ప్రాయంలోనే అంతర్జాతీయ బౌలర్లను ఉతికి ఆరేస్తున్నాడు. దీన్ని చూసిన పాకిస్తాన్ క్రికెట్ పండితులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అతని ఒంట్లో ఏఐ చిప్ ఉందేమో, ల్యాబ్‌లో టెస్టులు చేయాలని అంటున్నారు. భారత?లో క్రికెట్ అనేది కేవలం ఒక క్రీడ మాత్రమే కాదు. అది ఒక భావోద్వేగం. అందుకే ఏటా జరిగే ఐపీఎల్‌కు అంత క్రేజ్ ఉంటుంది. ఈ ఐపీఎల్‌లో ఎందరో యువ ఆటగాళ్లు తమ సత్తా చాటుకుంటున్నారు. అలాంటి వారిలో ఒకడు సూర్యవంశీ. రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న 15 ఏళ్ల బుడ్డోడు ప్రస్తుతం క్రికెట్ ప్రపంచానికి ప్రశ్నగా మారాడు. ప్రపంచ స్థాయి బౌలర్లను సైతం బెంబేలెత్తిస్తున్న అతని బ్యాటింగ్ శైలి, ఇప్పుడు పాకిస్థాన్‌లోని క్రికెట్ దిగ్గజాలను కూడా ఆశ్చర్యపరుస్తోంది. ప్రస్తుతం ఐపీఎల్ సీజన్‌లో సూర్యవంశీ అత్యంత భయంకరమైన బ్యాటర్‌గా మారాడు. కేవలం 15 ఏళ్ల వయసులోనే అతను చూపిస్తున్న పరిణతి, ఆత్మవిశ్వాసం ఆమోఘం. ఇప్పటి వరకు ఆడిన 8 మ్యాచ్‌లలో 357 పరుగులు సాధించి, ఆరెంజ్ క్యాప్ రేసులో రెండో స్థానంలో ఉన్నాడు. అతనిస్ట్రైక్ రేట్ 234 కంటే ఎక్కువగా ఉంది. ఇప్పటికే ఒక సెంచరీ సాధించాడు. ఐపీఎల్ 2026 ప్రారంభం నుంచే తన బ్యాట్‌తో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. సాధారణంగా 15-16 ఏళ్ల వయసులో క్రీడాకారులు శరీర ఆకృతి ఇప్పుడిప్పుడే మారుతుంటుంది. కానీ వైభవ్ మాత్రం ఎక్స్‌పీరియన్స్,? ఆటగాడిలా భారీ సిక్సర్స్ బాదుతున్నాడు. పాకిస్థాన్ క్రికెట్ నిపుణుడు నౌమాన్ నియాజ్ ఒక షోలో మాట్లాడుతూ... వాడా డోపింగ్ పరీక్షలు చేస్తున్నట్టు వైభవ్ సూర్యవంశీని ఏదైనా ల్యాబ్‌కు పంపించి పరీక్షించాలి. బహుశా అతని శరీరంలో ఏదైనా ఏఐ చిప్ అమర్చి ఉండొచ్చు. అతను మనిషిలా అనిపించడం లేదు" అని చమత్కరించాడు. సూర్యవంశీ బ్యాటింగ్‌లో పవర్ కంటే అతని టెక్నిక్, రిస్ట్ వర్క్ కీలక పాత్ర పోషిస్తున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. బంతిని స్టేడియం వెలుపలకు పంపే అతని ఆర్క్ అద్భుతంగా ఉందని నౌమాన్ నియాజ్ ప్రశంసించాడు. వైభవ్ సూర్యవంశీ ప్రదర్శనను ప్రత్యేకంగా మార్చిన కొన్ని అంశాలు ఉన్నాయి. అతను పుట్టే నాటికి విరాట్ కోహ్లీ ప్రపంచ ఛాంపియన్‌గా ఎదిగాడు. అటువంటి దిగ్గజాల గురించి తెలుసుకునేలోపే అదే స్థాయిలో రాణించడం సామాన్య విషయం కాదు. 18 ఏళ్లు వచ్చే వరకు శరీరంలో హార్మోన్ల మార్పులు జరుగుతుంటాయి.

# ప్రపంచ రికార్డుకు 11 పరుగుల దూరంలో కోహ్లీ



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టుకు విరాట్ కోహ్లీ మొదటి నుంచి వెన్నెముకగా నిలిచాడు. ఈ స్టార్ బ్యాటర్ ఇప్పుడు మరో అద్భుతమైన రికార్డుకు చేరువలో ఉన్నాడు. నేడు అనగా ఏప్రిల్ 27న ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ)తో జరగనున్న మ్యాచ్‌లో.. ఐపీఎల్ చరిత్రలో ఇంతవరకు ఎవరూ సాధించని ఘనతను కోహ్లీ అందుకోవడానికి సిద్ధంగా ఉన్నాడు. విరాట్ కోహ్లీ ప్రస్తుతం ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన వారి జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. అతను నేడు జరిగే మ్యాచ్‌లో కేవలం 11 పరుగులు చేస్తే.. ఐపీఎల్ చరిత్రలో 9,000 పరుగులు పూర్తి చేసిన ప్రపంచంలోనే మొదటి బ్యాట్స్‌మన్‌గా నిలుస్తాడు. ఇప్పటివరకు 274 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ, 39.95 సగటుతో 8,989 పరుగులు సాధించాడు. ఇందులో 8 అద్భుతమైన సెంచరీలు, 66 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఐపీఎల్ పరుగుల రేసులో ప్రస్తుతం కోహ్లీకి ఎవరూ సాటిలేరు. రెండో స్థానంలో ఉన్న రోహిత్ శర్మ, 276 మ్యాచ్‌లలో 7,183 పరుగులు సాధించాడు. అంటే కోహ్లీ, రోహిత్‌ల మధ్య 1,800 పరుగులకు పైగా భారీగా గ్యాప్ ఉంది. ఈ లీగ్‌లో ఇప్పటివరకు ఏ ఇతర బ్యాట్స్‌మెన్ కూడా 8,000 పరుగుల మార్కును దాటకపోవడం కోహ్లీ ఆధిపత్యానికి నిదర్శనం. ప్రస్తుతం జరుగుతున్న 2026 ఐపీఎల్‌లో విరాట్ కోహ్లీ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. అతను కేవలం 7 మ్యాచ్‌లలోనే 54.57 సగటుతో 328 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ రేసులో ముందున్నాడు. అతను ఇప్పటికే తన బ్యాట్‌తో 36 ఫోర్లు, 12 సిక్సర్లు బాది ప్రత్యర్థి బౌలర్లకు ముచ్చెమటలు పట్టిస్తున్నాడు. ఇక్కడి ప్రత్యేకత ఏమిటంటే, నేటి మ్యాచ్ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరుగుతోంది. ఇది విరాట్ కోహ్లీ పెరిగిన సొంత మైదానం. ఇక్కడి పిచ్, ఫీల్డ్‌లోని ప్రతి మూల గురించి అతనికి క్షుణ్ణంగా తెలుసు. గత సీజన్‌లో ఢిల్లీలో ఆర్సీబీ తరఫున అద్భుతమైన ప్రదర్శన చేసిన కోహ్లీ, ఈరోజు కూడా జట్టుకు విజయాన్ని అందించేందుకు ఒక పెద్ద ఇన్నింగ్స్ ఆడతానని ధీమాతో ఉన్నాడు. ఐపీఎల్‌లో 9,000 పరుగులు చేసిన తొలి బ్యాట్స్‌మన్‌గా నిలిచే అవకాశం. విరాట్ 274 మ్యాచ్‌లలో 8,989 పరుగులు చేశాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక సెంచరీలు (8) సాధించాడు. తమ అభిమాన ఆటగాడు ఈ అరుదైన మైలురాయిని చేరుకుని, జట్టును ప్లే-ఆఫ్స్‌కు చేర్చాలని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అభిమానులు ఆశిస్తున్నారు.

# అరుదైన రీతిలో అవుటైన రఘువంశీ



క్రికెట్ మైదానంలో బ్యాటర్లు క్లీన్ బౌల్డ్ అవ్వడం లేదా క్యాచ్ ఇచ్చి అవుట్ అవ్వడం మనం ఎప్పుడూ చూస్తుంటాం. కానీ ఆదివారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటర్ అంగ్ క్రిష్ రఘువంశీ ఎవరూ ఊహించని విధంగా అవుటై అందరినీ ఆశ్చర్యపరిచాడు. క్రికెట్ లోనే అత్యంత అరుదైన అబ్ స్ట్రక్టింగ్ ద ఫీల్డ్' రూపంలో అతను పెవిలియన్ చేరాడు. ఐపీఎల్ సుదీర్ఘ చరిత్రలో ఇలా అవుటైన నాలుగో ప్లేయర్‌గా రఘువంశీ నిలిచాడు. విశేషం ఏంటంటే ఇలా అవుటైన నలుగురూ భారతీయులే కావడం గమనార్హం. కేకేఆర్ ఇన్నింగ్స్ ఐదో ఓవర్లో ప్రిన్స్ యాదవ్ వేసిన ఆఖరి బంతిని రఘువంశీ మిడ్-ఆన్ వైపు నెట్టి సింగిల్ కోసం పరుగెత్తాడు. అయితే నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న కామరూన్ గ్రీన్ అతన్ని వెనక్కి వెళ్ళమని వారించాడు. దీంతో రఘువంశీ మళ్ళీ తన క్రీజులోకి రావడానికి వెనక్కి తిరిగాడు. సరిగ్గా అదే సమయంలో మహమ్మద్ షమీ విసిరిన త్రో నేరుగా స్టంప్స్ వైపు వస్తోంది. రఘువంశీ క్రీజులోకి డైవ్ చేసే క్రమంలో పిచ్ మీద ఉన్న 'డేంజర్ జోన్' లోకి రావడమే కాకుండా, షమీ విసిరిన బంతికి అడ్డంగా వచ్చాడు. ఆ బంతి నేరుగా రఘువంశీ శరీరానికి తగిలింది. షమీ అండ్ టీమ్ అప్పీల్ చేయడంతో థర్డ్ అంపైర్ రోహిత్ పండిట్ వీడియోను పరిశీలించి రఘువంశీని అవుట్‌గా ప్రకటించాడు. ఈ నిర్ణయంతో 9 పరుగుల వద్దే అతను వెనుదిరగాల్సి వచ్చింది. డగౌట్ వద్ద కేకేఆర్ కోచ్ అభిషేక్ నాయర్ అంపైర్లతో వాదించగా, రఘువంశీ అసహనంతో తన హెల్మెట్‌ను విసిరేసి నిరాశ వ్యక్తం చేశాడు. ఐసీసీ రూల్స్ ప్రకారం.. వికెట్ల మధ్య పరుగెత్తే సమయంలో ఒక బ్యాటర్ ఉద్దేశపూర్వకంగా తన దిశను మార్చుకుని, ఫీల్డర్ వేసే త్రో స్టంప్స్ కు తగలకుండా అడ్డుపడితే దాన్ని 'అబ్స్ట్రక్టింగ్ ద ఫీల్డ్' గా పరిగణిస్తారు. ఇక్కడ బంతి స్టంప్స్ కు తగిలే అవకాశం ఉందా లేదా అనేది ముఖ్యం కాదు, బ్యాటర్ కావాలనే తన రన్నింగ్ పాత్ మార్చుకున్నాడని అంపైర్ భావిస్తే అవుట్ ఇవ్వొచ్చు. పిచ్ మధ్యలో ఉండే సున్నితమైన ప్రాంతాన్ని బ్యాటర్ క్రాస్ చేసినా ఈ నిబంధన వర్తిస్తుంది.ఐపీఎల్ చరిత్రలో ఈ అరుదైన అవుట్ కు బలైన మొదటి ఆటగాడు యూసుఫ్ పఠాన్. 2013లో ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పఠాన్ బంతిని తొక్కేస్తూ పరుగెత్తడంతో అంపైర్లు అవుట్ ఇచ్చారు. ఆ తర్వాత 2019 సన్ రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఆడిన అమిత్ మిశ్రా, బంతి విసిరే సమయంలో తన రన్నింగ్ రూట్ మార్చి ఈ రకంగా అవుటయ్యాడు. ఇక మూడవ ప్లేయర్‌గా టీమ్ ఇండియా స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా నిలిచాడు. 2024 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సంజూ శాంసన్ విసిరిన త్రోకు అడ్డంగా రావడంతో జడేజాను అంపైర్లు అవుట్‌గా ప్రకటించారు. తాజాగా రఘువంశీ కూడా ఈ జాబితాలో చేరడంతో ఐపీఎల్ లో ఈ రూల్ మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఫీల్డింగ్ చేసే జట్టు అప్పీల్ చేసినప్పుడు మాత్రమే అంపైర్లు దీనిపై స్పందిస్తారు. కేకేఆర్ కేవలం 27 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న సమయంలో రఘువంశీ ఇలా అవుట్ అవ్వడం ఆ జట్టును కోలుకోలేని దెబ్బ తీసింది.

# రింకు సింపుల్ మ్యాన్..



కోల్?కతా నైట్?రైడర్స్ స్టార్ బ్యాటర్ రింకు సింగ్ చాలా రోజుల తర్వాత కీలక ఇన్నింగ్స్?తో అదరగొట్టాడు. తాజాగా ఎకానా స్టేడియం వేదికగా లఖ్?నవూ సూపర్ జెయింట్స్?తో జరిగిన మ్యాచ్?లో అద్భుతమైన బ్యాటింగ్, ఫీల్డింగ్?తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. చివరి బంతి దాకా క్రీజులో ఉండి, జట్టుకు పోరాడగలిగే స్కోర్ అందించాడు. దీంతో అతడికి మ్యాచ్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. అయితే మ్యాచ్ అనంతరం రింకు సింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్?గా మారాయి. ? అవార్డ్ ప్రజెంటేషన్ సమయంలో 'నువ్వు జట్టు కష్టాల్లో ఉన్న ప్రతీసారి ఆదుకుంటావు కాదా. అందుకే నీ పేరును అపద్బాంధవుడు రింకు అని మార్చమంటారా?' అని అడిగారు. దీనికి రింకు నవ్వుతూ 'వద్దు వద్దు, రింకు పేరే ఉండనివ్వండి. అదే బాగుంది' అని రిప్లై ఇచ్చాడు. దీనికి నెటిజన్లు అతడని ప్రశంసిస్తున్నారు. రింకు సింపుల్ మ్యాన్ అని కామెంట్లు పెడుతున్నారు. అయితే మ్యాచ్?లో రింకు బ్యాటింగ్?కు వచ్చే సమయానికి జట్టు 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లోఉంది. దీంతో భారీ షాట్లకు పోకుండా స్కోర్ బోర్డును ముందుకు నడిపించడంపైనే దృష్టి పెట్టినట్లు రింకు చెప్పాడు. ఎలాగైనా చివరి బంతి దాకా క్రీజులో ఉండాలని భావించినట్లు తెలిపాడు. చెత్త బంతులను మాత్రమే బౌండరీలకు తరలించాలనుకున్నట్లు వివరించాడు. వాస్తవానికి కేకేఆర్ ఇన్నింగ్స్ ప్రారంభమైన తీరు- ముగిసిన విధానానికి చాలా తేడా ఉంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక





# రాజ్ చాలా గ్రేట్

## : భర్తపై సమంత ప్రశంసలు

దర్శకుడు, నిర్మాత రాజ్ నిడిమోరును ప్రముఖ సినీ నటి సమంత వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇద్దరికీ ఇది రెండో వివాహం కావడం గమనార్హం. మరోవైపు, వీరి జీవిత ప్రయాణం సంతోషంగా, అన్యోన్యంగా ముందుకు సాగుతోంది. వ్యక్తిగతంగానే కాకుండా వృత్తిపరంగానూ సమంత-రాజ్ నిడిమోరుల బంధం మరింత బలపడుతోంది. 'ది ఫ్యామిలీ మ్యాన్ 2', 'సిటాడెల్: హనీ బన్నీ' వంటి విజయవంతమైన ప్రాజెక్టుల తర్వాత, ఇప్పుడు ఈ జంట 'మా ఇంటి బంగారం' సినిమా కోసం జట్టు కట్టారు.

సమంత సొంత బ్యానర్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' ద్వారా రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరు కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నందినీ రెడ్డి దర్శకత్వంలో వస్తున్న ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా వెన్నెల కిషోర్ అడిగిన 'మీ ఫ్యామిలీ మ్యాన్' ఎలా ఉంటారు? అనే ప్రశ్నకు సమాధానంగా.. "రాజ్ చాలా గ్రేట్, ఆయనో అద్భుతమైన క్రియేటర్" అంటూ సమంత తన భర్తపై ప్రశంసలు కురిపించడం వారి మధ్య ఉన్న గౌరవాన్ని చాటిచెబుతోంది. 2025 డిసెంబర్ 1న కోయంబత్తూరులోని ఈశా యోగా సెంటర్‌లో అత్యంత నిరాడంబరంగా జరిగిన వీరి వివాహం అప్పట్లో పెద్ద సంచలనం. ఇప్పుడు పెళ్ళైన తర్వాత వస్తున్న వీరి కాంబినేషన్లో వస్తున్న తొలి చిత్రం కావడంతో ఫ్యాన్స్ ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఒక సాధారణ గృహిణి పవర్‌ఫుల్ మహిళగా ఎలా మారిందనే కాన్సెప్ట్‌తో 'ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్టైనర్'గా వస్తున్న ఈ సినిమా మే 15న విడుదల కానుంది.

# కాకినాడలో 'మకుటం' షెడ్యూల్ పూర్తి..

## చిత్ర బృందానికి విశాల్ ధన్యవాదాలు



కోలీవుడ్ యాక్షన్ హీరో విశాల్ తన తాజా చిత్రం 'మకుటం' కోసం జరిపిన కీలక షెడ్యూల్‌ను పూర్తి చేశారు. గత రెండు వారాలుగా ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో జరిగిన ఈ చిత్రీకరణ ముగిసినట్లు ఆయన సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఈ షెడ్యూల్ పూర్తి కావడంతో చిత్ర బృందం చెన్నైకి తిరిగి వెళ్లింది. సినిమాలోనే అత్యంత కష్టమైన 90ల నాటి నేపథ్యంలోని సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో చిత్రీకరించినట్లు విశాల్ తెలిపారు. ఈ రెండు వారాలు తాను తీవ్ర అనారోగ్యంతో బాధపడినప్పటికీ, పట్టుదలతో షూటింగ్ పూర్తి చేశానని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రయాణంలో తనకు సహకరించిన చిత్ర బృందానికి విశాల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు."ఎలాంటి ఇగో లేకుండా వృత్తిపట్ల అంకితభావం చూపిన నా డార్లింగ్ అంజలికి, డీఓపీ అభినందన్‌కు, బృందా మాస్టర్‌కు, నా దర్శకత్వ బృందానికి, తీవ్రమైన ఎండలను తట్టుకుని పనిచేసిన నటీనటులందరికీ ధన్యవాదాలు" అని విశాల్ తన పోస్ట్‌లో రాశారు. తనకు అండగా నిలిచిన కాబోయే అర్ధాంగి సాయిధన్సికకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.మంగళవారం నుంచి చెన్నైలో చివరి షెడ్యూల్ ప్రారంభం కానుందని విశాల్ వెల్లడించారు. త్వరలోనే జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతంలో సినిమా నుంచి తొలి సింగిల్ విడుదల కానుందని, ఆయన మ్యాజిక్ కోసం సిద్ధంగా ఉండాలని అభిమానులకు సూచించారు.కాగా, మకుటం చిత్రానికి విశాల్ స్వయంగా దర్శకత్వం వహిస్తుండడం విశేషం ఈ చిత్రం తమిళంలో 'మగుడం' పేరుతో రూపుదిద్దుకుంటోంది.

# బాలయ్య పెద్ద మనసు..

## భారీగా రెమ్యునరేషన్ తగ్గించిన నటసింహం



సినిమా రంగంలో హీరోల పారితోషికాలు ఆకాశాన్ని తాకుతున్న ఈ రోజుల్లో నందమూరి బాలకృష్ణ తన నిర్మాత శ్రేయస్సు కోసం తీసుకున్న ఓ నిర్ణయం ఇండస్ట్రీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తదుపరి చిత్రం కోసం తన రెమ్యునరేషన్‌ను ఏకంగా రూ. 10 కోట్లు తగ్గించుకుని, నిర్మాతకు అండగా నిలబడ్డారు. సినిమా ఫలితంతో సంబంధం లేకుండా కోట్లలో డిమాండ్ చేసే సంస్కృతికి భిన్నంగా బాలయ్య చూపిన ఈ చొరవపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.'అఖండ'తో మొదలైన బాలకృష్ణ విజయ పరంపర బాక్సాఫీస్ వద్ద కొనసాగుతోంది. అయితే, గతేడాది విడుదలైన 'అఖండ-2' భారీ బడ్జెట్‌తో (సుమారు రూ. 120-125 కోట్లు) తెరకెక్కింది. ఈ సినిమా మంచి వసూళ్లు సాధించినప్పటికీ, అధిక నిర్మాణ వ్యయం కారణంగా నిర్మాతలకు ఆశించిన స్థాయిలో లాభాలు మిగల్లేదని ట్రేడ్ వర్గాల సమాచారం. సాధారణంగా సినిమా ఫలితంతో సంబంధం లేకుండా హీరోలు తమ పారితోషికాన్ని పూర్తిగా తీసుకుంటారు. కానీ, తనను నమ్మిన నిర్మాత నష్టపోకూడదనే ఉద్దేశంతో బాలకృష్ణ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. గతంలో రూ. 40 కోట్లు అందుకున్న ఆయన, ఇప్పుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో చేయబోతున్న సినిమా కోసం రూ. 30 కోట్లకే అంగీకరించినట్టు తెలుస్తోంది.ప్రస్తుతం బాలకృష్ణ కెరీర్ దూకుడుగా సాగుతోంది. గోపీచంద్ మలినేనితో చేస్తున్న సినిమాలో ఆయన మరోసారి పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నారు. 'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత ఈ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి.ఇక, బాలయ్య భవిష్యత్ ప్రాజెక్టుల లైనప్ కూడా ఆసక్తి రేపుతోంది. ప్రముఖ దర్శకుడు కొరటాల శివతో ఆయన చేయబోయే సినిమా దాదాపు ఖరారైంది. ఈ భారీ ప్రాజెక్టు మే 1న పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభం కానుంది. జూన్ లేదా జులై నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలుపెట్టాలని చిత్ర బృందం భావిస్తోంది. వీరితో పాటు వివేక్ ఆత్రేయ, క్రిష్ వంటి ప్రతిభావంతులైన దర్శకులు కూడా బాలయ్యతో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నారు. మొత్తంగా హిట్టు ఫ్లాపులతో సంబంధం లేకుండా నిర్మాత బాగుండాలని కోరుకునే బాలకృష్ణ వైఖరి పరిశ్రమకు ఆరోగ్యకరమైన సంకేతమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# విలన్ గా అబ్బాస్ ..

## ఓటీటీకి వస్తున్న 'ఎగ్జామ్' సిరీస్!

కోలీవుడ్ తెరపై అందమైన హీరోల జాబితాలో కొంతకాలం పాటు మెరిసిన పేరు అబ్బాస్. 'ప్రేమదేశం' సినిమాతో ఆయనకి వచ్చిన క్రేజ్ అంతా ఇంతా కాదు. ఆ తరువాత హీరోగాను .. హీరో స్థాయి తరువాత పాత్రలలోను ఆయన కొంతకాలం పాటు సందడి చేశాడు. ఆ తరువాత అవకాశాలు తగ్గడంతో ఆయన విదేశాలకు వెళ్లిపోయాడు. అప్పటి నుంచి ఆయన ఆచూకీ తెలియలేదు. చాలా కాలం తరువాతనే ఆయన గురించిన వార్తలు సోషల్ మీడియాలో ప్రత్యక్షమయ్యాయి.అబ్బాస్ మళ్లీ సినిమాలలో చేస్తే బాగుంటుందనే అభిప్రాయాలు వినిపించడం మొదలైంది. అనవసరంగా ఆయన వెండితెరకి దూరమయ్యాడంటూ ఆయన అభిమానులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే రీసెంట్గా విడుదలైన 'హ్యాపీ రాజ్' సినిమాతో అబ్బాస్ రీ ఎంట్రీ ఇచ్చాడు. ఈ సినిమాలో ఆయన హీరోయిన్ తండ్రి పాత్రలో కనిపించాడు. విలన్ రోల్స్ కి ఆయన బాగా సెట్ అవుతాడని అనిపించుకున్నాడు. అనుకున్నట్టుగానే విలన్ షేడ్స్ కలిగిన ఒక కీలకమైన పాత్రలో ఆయన ఒక వెబ్ సిరీస్ చేశాడు. అబ్బాస్ తొలిసారిగా నటించిన ఆ తమిళ సిరీస్ పేరే 'ఎగ్జామ్'. కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లోని లొసుగులను బహిర్గతం చేసే దిశగా ఈ సిరీస్ కొనసాగుతుంది. తమిళ ఇండస్ట్రీలో మంచి క్రేజ్ ఉన్న దుషారా విజయన్, అదితి బాలన్ నటించిన ఈ సిరీస్ కి సర్జుణం దర్శకత్వం వహించారు.

# తొలి హిందీ సినిమా వేదికపై కన్నీళ్లు పెట్టుకున్న సాయి పల్లవి

దక్షిణాదిలో తన సహజ నటనతో అశేష అభిమానులను సంపాదించుకున్న నటి సాయి పల్లవి బాలీవుడ్‌లో తన ప్రయాణాన్ని ప్రారంభించబోతున్నారు. ఆమె నటిస్తున్న తొలి హిందీ చిత్రం 'ఏక్ దిన్' ప్రమోషనల్ ఈవెంట్‌లో మాట్లాడుతూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు. ఈ వేదికపై ఆమిర్ ఖాన్, జునైద్ ఖాన్, చిత్ర బృందంతో కలిసి పాల్గొన్న సాయి పల్లవి, తన సినీ ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "నేను ఏ పని చేశానో నాకు తెలియదు, కానీ నేను చేసిన పనే నన్ను ఇంతమంది ప్రతిభావంతుల మధ్యకు తీసుకువచ్చిందని సంతోషంగా ఉంది. ఈ క్షణంలో ఎంతో వినమ్రంగా భావిస్తున్నాను. ఆమిర్ సర్ లాగా బహిరంగంగా భావోద్వేగాలను ప్రదర్శించే ధైర్యం నాకు లేదు. కొన్నిసార్లు లైట్లు డిమ్‌గా ఉంటే బాగుండుననిపిస్తుంది, అప్పుడు నేను కూడా కాస్త ఎమోషనల్ అవ్వొచ్చు" అంటూ కంటతడి పెట్టుకున్నారు.తన సహనటుడు జునైద్ ఖాన్‌ను ఆమె ప్రశంసించారు. జునైద్ చాలా మంచి సహనటుడని, చెప్పిన మాట వినే మంచి అబ్బాయని నవ్వుతూ అన్నారు. చిత్ర బృందం కథ చెప్పిన విధానం అద్భుతంగా ఉందని, వారు వివరిస్తుంటే సన్నివేశాలు కళ్లముందే కనిపించాయని తెలిపారు. దశాబ్ద కాలంగా మలయాళం, తమిళం, తెలుగు సినిమాల్లో పనిచేసిన తన ప్రయాణం ఇక్కడి వరకు తీసుకువచ్చిందని ఆమె పేర్కొన్నారు."ఇది నా మొదటి హిందీ సినిమా. నిజం చెప్పాలంటే, నేను చాలా ఉద్వేగంగా ఉన్నాను. కానీ ఈ ప్రయాణం ఎంతో అందంగా సాగింది. నాకు ఈ అవకాశం ఇచ్చిన ఆమిర్ ఖాన్‌కు, చిత్ర బృందానికి ధన్యవాదాలు" అని సాయి పల్లవి అన్నారు. ఈవెంట్‌లో కొద్దిసేపు హిందీలో మాట్లాడేందుకు ప్రయత్నించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న 'ఏక్ దిన్' చిత్రం, 2016 థాయ్ సినిమా 'వన్ డే'కి రీమేక్‌గా తెరకెక్కుతోంది.



# సుశాంత్‌సింగ్ రాజ్‌పుత్ మృతి కేసు.. నటి రియా చక్రవర్తికి బిగ్ రిలీఫ్

నటి రియా చక్రవర్తి, ఆమె సోదరుడు షోవిక్, తల్లి సంధ్యకు ముంబైలోని ప్రత్యేక కోర్టులో భారీ ఊరట లభించింది. వారి బ్యాంక్ ఖాతాలను డీఫ్రీజ్ చేయాలని శనివారం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. 2020లో నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణం తర్వాత నమోదైన డ్రగ్స్ కేసులో భాగంగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) వారి ఖాతాలను స్తంభింపజేసిన విషయం తెలిసిందే.గతంలో కొన్ని ఖాతాలపై నిషేధం తొలగించినప్పటికీ, ఐసీఐసీఐ, యాక్సిస్, కోటక్ బ్యాంకుల్లోని మరికొన్ని ఖాతాలను కూడా విడుదల చేయాలని రియా కుటుంబం తాజాగా పిటిషన్ దాఖలు చేసింది. ఎన్‌డీపీఎస్ చట్టంలోని సెక్షన్ 68ఖీ ప్రకారం ఎన్‌సీబీ సరైన నిబంధనలు పాటించలేదని, కాబట్టి ఖాతాలను స్తంభింపజేయడం చట్టవిరుద్ధమని వారి తరఫు న్యాయవాదులు వాదించారు. ఈ వాదనలపై ఎన్‌సీబీ తరఫు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. రియా ఒక డ్రగ్ సిండికేట్‌లో చురుకైన సభ్యురాలని, అందుకే అధికారి ఖాతాలను ఫ్రీజ్ చేశారని తెలిపారు.అయితే, ఇరుపక్షాల వాదనలు విన్న ప్రత్యేక న్యాయమూర్తి యు.సి.దేశ్‌ముఖ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్‌డీపీఎస్ చట్టంలోని సెక్షన్ 68ఖీ(2) ప్రకారం ఏదైనా ఆస్తిని లేదా ఖాతాను ఫ్రీజ్ చేసిన 30 రోజుల్లోగా 'కాంపిటెంట్ అథారిటీ' నుంచి నిర్ధారణ ఉత్తర్వులు పొందాలని, కానీ ఈ విషయంలో ఎన్‌సీబీ ఆ నిబంధనను పాటించలేదని స్పష్టం చేశారు. ఎన్‌సీబీ ఈ వైఫల్యాన్ని అంగీకరించినందున, ఖాతాలను డీఫ్రీజ్ చేయాలన్న అభ్యర్థనను అనుమతిస్తున్నట్లు న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613